## సింగరేణి ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్
# జయంతి వేడుకలు



16లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 35
సహర్
ఉ॥ 04 : 33






# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 15, ఏప్రిల్, 2023 16 పేజీలు


## మాఫియాతో
# జతే



స్వలాభాల బాటలో అధికారపార్టీ నేతల పయనం

అందుకే ప్రశ్నించరు.. గొంతెత్తరు..

ప్రత్యర్థులపై అంటీముట్టనట్లుగా..

ప్రతిష్ఠ దిగజారుతున్నా పట్టింపలేని దుస్థితి

ఐనా వారే పార్టీ సారధులు...

2లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, ములుగు:**
రాష్ట్రమంతా రాజకీయ వేడి.. అక్కడ మాత్రం మాఫియాతో జోడీ... పార్టీ ఏమైనా పర్వాలేదు. మేంబాగుంటే చాలు.. అనే ప్రత్యేకమై ఏజెండాతో పయనిస్తున్న నేతలవల్ల అధికారపార్టీకి కార్యకర్తలే కాకుండా జనంకూడా క్రమక్రమంగా దూరం అవుతున్నా గమనించలేని పరిస్థితి. కేవలం ఇసుక మాఫియాతోనే దగ్గరగా ఉండాలని కోరుకునే కొందరు ముఖ్యనేతలు పార్టీ నుండి జనం దూరంగా పోతున్న విషయాన్ని తెలిసినా పట్టించుకోవడంలేదు.





## ముందస్తు ఆస్తి పన్ను చెల్లించే వారికి
# ఎర్లీబర్డ్ పథకం






2లో..

**ప్రభాతవార్త , వరంగల్ కార్పొరేషన్ :**
మున్సిపాలిటీల్లో ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించే వారికి ప్రభుత్వం ఎర్లీబర్డ్ పథకాన్ని అమలు చేస్తోంది. నిర్ధిష్ట గడువులోగా చెల్లించిన వారికి పన్నులో 5శాతం రాయితీ కల్పి స్తోం ది. ఈనెల 30వరకు అవకాశం ఇస్తోం ది. ఈమేరకు మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

నిర్ధిష్ట గడువులోగా చెల్లించేవారికి 5శాతం రాయితీ

బకాయిలు పేరుకుపోకుండా చేయడమే లక్ష్యం

ఈనెలాఖరు వరకు గడువు

ప్రత్యేక కేంద్రాలు తెరవాలని ఉన్నతాధికారుల ఆదేశాలు

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి
# అండగా ఉంటాం



ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

16లో..

**ములుగు జిల్లా ప్రభాతవార్త:**
ములుగు జిల్లా పోలీస్ అర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనుకొని విధింగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ గౌష్ ఆలయం శుక్రవారం తన స్వస్థలం అయిన వెంకటాపూర్‌లోని వారి నివాసం వద్ద ప్రసాద్ పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## నిరుద్యోగ మార్చ్ యవత
## భవిష్యత్తుకు నాంది

రాష్ట్ర యువత భవిష్యత్తుకోసమే నిరుద్యోగ మార్చ్

బంగారు తెలంగాణలో నిరుద్యోగులకు అంధకారం

వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



9లో..

## సామాజిక పరివర్తన కోసమే విద్య..

బాబా సాహెబ్‌కు ఘనమైన నివాళి



2లో..

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
సామాజిక పరివర్తనకోసం విద్య.. అని హైదరాబాద్ డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య ఈ.సుధారాణి అన్నారు. కేయూ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన భారతరత్న డా.బీఆర్.అంబేద్కర్ 132వ జయంతి సభలో ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను, పరిశోధకులను, బోధనేతర, బోధన ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు.

# మాఫియాతో 'జత'

(మొదటి పేజీ తరువాయి..)

పేరుకే అధికారపార్టీ నేతలు... కానీ ఆస్థాయిలో వ్యవహరిస్తున్న పరిస్దితులు లేవు. కేవలం తమ స్వలాభాల కోసమే రాజకీయాలను వాడుకుంటూ పార్టీ పటిష్ఠతను విస్మరిస్తూ పోతున్నా పట్టించుకునే వారే లేరు. ఓవైపు భద్రాచలం నియోజకవర్గంలో మరోవైపు ములుగుజిల్లాలో మిళితమైన ఉన్న వెంకటాపురం వాజేడు మండలాల్లో అధికారపార్టీ తిరోగమనదిశగా వెలుతోందనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. ఇటీవలె కాలంలో ఈ ప్రాంతంలో బిఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగానే ఆదాయాన్ని పెంచేసుకోవాలనే లక్ష్యాన్ని పెట్టుకొని అందుకు అనుగుణంగానే ప్రణాళికాబద్దంగా పనిచేస్తున్నారు. పార్టీ ప్రయోజనాలకంటే ఇసుక మాఫియా బాగోగులపైనే ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్న కొందరు నాయకులు బినామీలతో జతకట్టేస్తూ పార్టీని విస్మరిస్తూ పోతున్నారనే విమర్శలు సాక్షాత్తూ కారుపార్టీ కార్యకర్తల్లోనే వ్యక్తం అవుతున్నాయి. ఇసుక మాఫియా అడ్డగోలు వ్యవహారాలకు సంపూర్ణంగా సహకరిస్తున్న నాయకులు రాబోయే ఎన్నికల్లో ఈ పరిస్దితులు పార్టీకి నష్టంతెస్తాయనే విషయాన్ని మాత్రం పట్టించుకోవడంలేదు.

### గొంతులు మాగబోయాయి

అడ్డగోలు వ్యవహారాల్లో తలమునకలైన కొందరు బిఆర్ఎస్ నేతలు ప్రతిపక్షపార్టీ నేతల తప్పిదాలను సైతం బహిర్గంచేయలేక మౌనంగా ఉండటంవల్ల రాబోయే ఎన్నికల్లో మరోసారి అధికారపార్టీకి పరాభవం తప్పదనే భావన అధికారపార్టీలో బలంగా నాటుకొంది. నేతల స్వలాభాల వేట కారణంగా ఇప్పటికే పార్టీలో చీలికవాదం వినిపిస్తున్న పరిస్దితి ఉంది. ఇసుక మాఫియాతో బలమైన స్నేహం చేస్తున్న నాయకులు తమ బండారం బయటపడకుండా ఉండాలంటే ప్రతిపక్షం జోలికి వెల్లకూడదనే దృఢమైన నిర్ణయంతో ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఓ ఇసుక బినామీ వాజేడు మండలంలో అధికారపార్టీ మొత్తం తన గుప్పిట్లోనే ఉందనే అక్కడ అడ్డదారిలో జరగాల్సిన గ్రామసభలు ఉంటే వాటిని అధికారపార్టీకి చెందిన కొందరు నాయకులే దగ్గరుండి మరీ జరిపించారని ఇప్పటికే ప్రచారంలోకి తెచ్చారు. బినామీ ప్రచారం నేపద్యంలో ప్రతిపక్షం చేతికి అధికారపక్షం చిక్కింది. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు ఇసుక అంశాన్నే వాడుకునేలా ఇప్పటికే ప్రతిపక్షం రంగంసిద్దంచేసుకొని ఉందట. ఆ ఫోబియాలో పాపం అధికారపార్టీ నాయకులు తేలు కుట్టినా కుట్టనట్లే ఉండాలనే నిర్ణయంతో ఉన్నారట.

### దగా అంటారు...ప్రశ్నించే ధైర్యంచేయరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకంలో అవినీతి చోటుచేసుకొందని దళితబంధు ఇప్పిస్తామని ప్రతపక్ష నేతలు రెండు మండలాల్లో లబ్దిదారుల నుండి లక్షల్లో వసూళ్ళు చేసారంటూ అక్కడక్కడా మాట్లాడే అధికారపార్టీ నేతలు అధికారంలో ఉండికూడా ధైర్యంగా చెప్పలేక పోవడం వెనక ఆయానేతలు సైతం అడ్డగోలు వ్యవహారాల్లో బాగస్వామ్యం కావడమే. తాము దళితబంధు కోసం మాట్లాడితే ప్రతిపక్ష నేతలు తమ ఇసుక బండారాలు ఇతరత్రా వసూళ్ళ వ్యవహారాలు వెలుగులోకి తెస్తారనే భయాందోళనతో వారు తేలు కుట్టిన వ్యవహారాన్నే ఫాలో అవుతున్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాన్ని ఇరుకునపెట్టే దళతబంధు అంశం అధికారపార్టీకి పెద్దగా ఉపయోగపడకుండానే బిఆర్ఎస్ నేతలు ఇసుక మాఫియాతో స్నేహం చేయడం గమనార్హం.

### బాలసాని ఏంచేస్తారో..

పార్టీ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్న నేతల వ్యవహారం ప్రచారంలో దూసుకుపోతున్న తరుణంలో భద్రాచలం అసెంబ్లీ నియోజకర్గం భాద్యతలు తీసుకున్న వెంకటాపురం వాజేడు ప్రాంతానికి చెందిన నేత బాలసాని లక్ష్మినారాయణఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ రూపంలో వెంకటాపురం వాజేడు మండలాల్లో అధికారపార్టీకి బలమైన పోటీ ఉండనే ఉండగా తాజాగా పొంగులేటి అడుగులవల్ల సైతం ఎక్కువగా అధికారపార్టీకే నష్టం జరుగుతున్న పరిస్దితి ఒకటిరెండు సంఘటనలు ప్రస్ఫుటం చేస్తున్నాయి. కొందరు బిఆర్ఎస్ నేతల మాఫియా పోకడలవల్లే పార్టీని వీడాల్సివస్తోందని కొందరు ఇప్పటికే బహిరంగంగానే చెపుతున్నారు. ఈ తరుణంలో బాలసాని పార్టీ ప్రతిష్ఠను పెంపొందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనేది కార్యకర్తలో మెదులుతున్న ప్రశ్న. సొంతపార్టీలోనే స్వలాభాల రాజకీయం చోటుచేసుకున్న నేపధ్యంలో బాలసాని సైతం ప్రతిపక్షాల తప్పదాలను ధైర్యంగా బహిర్గతం చేయగలరా..?అనేది ఇక్కడ ప్రశ్నార్ధకమే.

# ముందస్తు ఆస్తిపన్ను చెల్లించేవారికి ఎర్లీబర్డ్ పథకం

(మొదటి పేజీ తరువాయి..)

### ఎర్లీబర్డ్ పథకంపై విస్తృత ప్రచారం..

పురపాలికల్లో నిర్వహణ ఖర్చుకు అవసరమైన సాధారణ నిధి సమీకరణకు పురపాలకశాఖ ఎర్లీబర్డ్ పథకంపై విస్తృత ప్రచారం కల్పించి ముందస్తుగా ఆస్తిపన్ను రాబట్టే దిశగా మున్సిపల్ అధికారులు కసరత్తు ప్రారంభించారు. బల్దియాలకు సాధారణ నిధి కింద వచ్చే నల్లాపన్నుతో పాటు దుకాణాల అద్దె, వర్తకపన్ను, వాణిజ్య ప్రకటనలపై వచ్చే ఆదాయంతో పోలిస్తే ఆస్తిపన్ను కీలకం. దీనిని ముందస్తుగానే వసూలు చేయడం ద్వారా అటు బల్దియాకు ఆదాయం సమకూర్చుకోవడమే కాకుండా మరోవైపు చెల్లింపుదారులను ప్రోత్సహించంఏదుకు పన్నులో 5శాతం రాయితీ పొందే అవకాశాన్ని పురపాలక శాఖ కల్పించింది. గత ఏడాది ముందస్తుగా ఆస్తిపన్ను చెల్లించేందుకు చాలామంది ముందుకు రావడంతో అదే ఉత్సాహంతో ఈసారి కూడా సాధ్యమైనంతమేర ఆస్తిపన్ను వసూలు చేయాలని అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈనెల 30తేదీ వరకు చెల్లింపులకు అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్లీబర్డ్ పథకం గురించి ప్రభాతవార్త ప్రత్యేక కథనం..

### అర్హులెవరంటే..

2022-23 ఆర్థిక సంవత్సరంలో నివాస, నివాసేతర ఆస్తులపై ఎలాంటి బకాయిలు లేకుండా పన్ను పూర్తిగా చెల్లించినవారు ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ఎర్లీబర్డ్ పథకానికి అర్హులు. రాయితీ పొందాలనుకునే వారు గతేడాది తమ ఆస్తిపన్నును పూర్తిగా చెల్లించి ఈ ఏడాదికి సంబంధించి ముందస్తుగా చెల్లిస్తే వారికి కూడా రాయితీ ఇవ్వనున్నారు.

### బకాయిలు పేరుకుపోకుండా చేయడమే లక్ష్యం..

పురపాలికలకు ముఖ్య ఆదాయ వనరుల్లో ఒకటైన సాధారణ నిధి వసూళ్లు బల్దియాలకు తలనొప్పిగా మారుతున్నాయి. ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి చేయగలిగితే తప్ప పూర్తిస్థాయిలో పన్నుల వసూలు సాధ్యం కావడం లేదు. ఒక్కోసారి బకాయిలు పేరుకుపోయి మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు నిలిచిపోవడంతోపాటు బిల్లుల చెల్లింపులు, సిబ్బంది కార్మికుల జీత భత్యాలకు కష్టంగా మారుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పురపాలక శాఖ ఎర్లీబర్డ్ ద్వారా ముందస్తు పన్నులు కట్టేవారికి రాయితీ ప్రకటించింది.

### ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు..

మున్సిపాలిటీల్లో ఎర్లీబర్డ్ పథకం అమల్లో భాగంగా ప్రత్యేక కేంద్రాలు తెరవాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. బిల్‌కలెక్టర్లకు నిర్ణీత లక్ష్యాలు విధించనున్నారు. ఈ పథకంపై నిత్యం నివేదికలను సమర్పించాలని ఉన్నతాధికారులు సూచించారు. ఏటా ఆస్తిపన్నులో వడ్డీ మాఫీ అమలు చేస్తున్నారు. కోవిడ్ వేళ రూ.10వేల లోపు ఆస్తిపన్ను కలిగినవారికి 50శాతం మాఫీ చేశారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడుదాం



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 14:**

కుల వివక్షతను అంతం చేద్దాం సామాజిక న్యాయాన్ని సాధిద్దాం అనే నినాదంతో సిఐటియు సామాజిక న్యాయ వారోత్సవాలను విర్వహిస్తుందని సిఐటియు హసన్‌పర్తి మండల కన్వీనర్ పుల్ల అశోక్ తెలిపారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ నిధిని సేకరించారు. ఈ సందర్భంగా పుల్ల అశోక్ మాట్లాడుతూ దళితులు గిరిజరులు మహిళలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాసంఘాలకు అండగా కార్మిక వర్గం నిలుస్తుందని అందుకోసం సంఘీభావ నిధిని సేకరిస్తున్నామని కుల వివక్షతకు వ్యతిరేకంగా రాబోవు కాలంలో సిఐటియు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికీ కులవివక్ష అంటరానితనం కొనసాగాతుందని దళితులను అంటరాని వారిగా దూరం పెట్టడం దళితులపై భౌతిక దాడులు చేయడం జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుందని ఆ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం భారత కార్మిక వర్గం మీద ఉందని అన్నారు. సామాజిక న్యాయం రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య హక్కులకై కార్మిక వర్గం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రామ శివాని, వనజ, కుమారస్వామి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పరివర్తనకోసం విద్య..



(మొదటి పేజీ తరువాయి..)

సామాజిక అసమానతలు రూపుమాపినప్పుడే డాక్టర్ బాబా సాహెబ్‌కు ఘనమైన నివాళి అన్నారు. ఆయన సమానత్వ పత్రిక అని, ఆయన పరిశోధన గ్రంథాల ఫలితమే నేటి కేంద్ర సంస్థలుఅని, ప్రతీ రంగంలో మహిళ ప్రాధాన్యంకోరారు అని ఆయన ఆయనకోసం జీవించలేదని, అణగారిన ప్రజలను జాగృతం కోసం జీవించారని కొనియాడారు. సభ అధ్యక్షులు రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువత ఆయనను ఆదర్శంగీ తీసుకుని ఆయన రచనలను అవపాసన చేసుకోవాలన్నారు. అనంతరం గత సంవత్సర కాలంలో పదవీ విరమణ చేసిన ఆచార్యులు ఆచార్య కె.డేవిడ్, ఆచార్య వీరన్నలను సత్కరించారు. అదేవిధగా వివిధ విభాగాల్లో గత సంవత్సర కాలంలో పరివోధనలు పూర్తి చేసి డాక్టరేట్ పొందిన ఎస్సీ,ఎస్టీ పరిశోధక విద్యార్థులను శాలువ, జ్ఞాపికతో సన్మానించారు. అందుకుముందుగా దూరవిద్యకేంద్ర ప్రాంగణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ స్టడీసెంటర్ సంచాలకులు డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్ సంయోజకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య టి.మనోహర్, డా.సుమతి, ఉమామహేవ్వరి, ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య బన్న ఐలయ్య, బి.సురేష్‌లాల్, విజయబాబు, ఎం.సదానందం, వరలక్ష్మీ, తిరుమలదేవి తదితరులు పాల్గొన్నారు.

### - ఆర్ట్స్ కళాశాలలో..:

డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆర్థిక, సామాజిక అసమానతలను తొలగించుటకు నిరంతరం పాటుపడిన గొప్ప మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..:

కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ.ఈసం నారాయణ, డాక్టర్‌పుల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్శంగా కేయూ దూరవిద్య కేంద్రం ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దూరవిద్యకేంద్రం పీఆర్‌డీ డాక్టర్ సంగాల ఎప్రామ్‌రాజ్, ఎస్జీఎల్సీ ఈ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ పోలేపాక ప్రతాప్, మంద శ్యాం, బేడ బుడగ జంగాల యూత్ అసోసియేషన్ స్టేట్‌వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పాటి వెంకటేశ్, సంగాల స్వామి, రమేష్ పాల్గొన్నారు.

### పింగిలి మహిళా డిగ్రీ కళాశాలలో..:

స్థానిక వడ్డేపల్లిలోగల పింగిలి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బత్తిని చంద్రమౌళి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా.సుహాసిని, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.పార్వతి, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.రామకృష్ణారెడ్డి, సుమలత, స్నేహలత, రజిత,శ్యామల, రజిత, కల్పన, రాధిక, విజయ, భాస్కర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అక్రమ రవాణాలను అరికట్టాలి

### సాంఘిక సేవా సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 14:**

బాల్య వివాహాలను, మానవ అక్రమ రవాణాలను అరికట్టాలని ఎస్.ఎం.ఎం సాంఘిక సేవా పమితి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ అన్నారు. మండలంలోని అర్వపల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ అధ్యక్షతన మహిళలందరికీ మానవ బాలల అక్రమ రవాణా, బాల్యవివాహాలు అరికట్టడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఈసంపల్లి సుదర్శన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించడానికి కంకణబద్ధులై వివిధ సంఘాలను బలోపేతం చేసుకులటూ తమ కాళ్ళ మీద తాము నిలబడడానికి వృత్తి నైపుణ్య శిక్షణ (టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్) కార్యక్రమాలు దోహద



పడతాయని అన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచడానికి మహిళలు స్వయంకృషితో అభివృద్ధి సాధించుటకుకృషి చేయాలని సూచించారు. వివిధ వృత్తులపై అవగాహన ఓరెంటేషన్ బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలు ఫేస్‌బుక్ యూట్యూబ్, ఇన్స్‌ట్రాగ్రామ్, ట్విట్టర్, చాటింగ్ తదితర సోషల్ మీడియా ప్రభావంతో రాష్ట్రంలో ఎక్కువ నేరాలు, లైంగిక వేధింపులు జరుతున్నా యని అన్నారు. ఈ సమావేశంతో జన శిక్షణ సంస్థ రిసోర్స్ పర్సన్ చంద్రకళ, అంగన్వాడి టీచర్ జమున, గ్రామంలోని వివిధ మహిళా సంఘాల సభ్యులు పాల్గోన్నారు.

# అంతర్‌జిల్లా దొంగలముఠా అరెస్ట్



**బయ్యారం, ఏప్రిల్14, ప్రభాతవార్త**

అంతర్‌జిల్లా దొంగల ముఠాను అరెస్ట్‌చేసినట్లు మహబూబాబాద్ ఏఎస్పి జోగుల చెన్నయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉదయం బయ్యారం శివారులో వాహన తనిఖీలు చేస్తుండగా మహబూబాబాద్ వైపు నుండి ఒక స్కూటి ఇల్లందు వైపు వస్తూ పోలీస్‌వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా ఆ స్కూటిని, సదరు వ్యక్తిని పట్టుకొని విచారించారు. అతనిపేరు కొప్పు కౌశిక్‌కుమార్ తండ్రి సమ్మయ్య జిల్లాకేంద్రంలోని కృష్ణకాలనీకి చెందినవాడు. జిల్లా డి.యం.హెచ్.వో కార్యాలయంలో వాక్సినేషన్ టెక్నిసియన్‌గా గత రెండు సంవత్సరాల నుండి కాంట్రాక్టుబేసిక్ మీద ఉద్యోగం చేస్తూ వ్యాక్సినేషన్ రిపేర్ కోసం మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పిహెచ్‌సిల మీద అవగాహన ఉండి అప్పుడప్పుడు ఫీల్డ్‌వర్క్ హెల్ప్‌కోసం ఇంటిపక్కవారిని పిహెచ్‌సిలకు తీసుకెళ్తూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు ఎదైనా అక్రమ మార్గంలో సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన ఇంటి సమీపంలో ఉండే ఆగుర్తి లోకేష్, ధరావత్ సుదీర్, ఆగుర్తి పునిత్, మోర్ల సందీప్‌కుమార్, ఎర్రంశెట్టి సాయినాయుడు, గుండె శివసాయిలతో కలసి వివిధ పిహెచ్‌సిలో ఉండే టి.వి, ఇన్వేర్టర్, బ్యాటరీ, కంప్యూటర్ వస్తువులను , సెటాప్‌బాక్సులను దొంగలించి వాటిని ఎక్కువరేటుకు అమ్మి వచ్చిన బచ్చిన డబ్బును సమానంగా పంచుకుందామని చెప్పగా అందరు సరే అనడంతో అందరు కలసి బయ్యారం,గార్ల, కురవి, కేసముద్రం, నెల్లికుదురు, గూడూరు, మండలాల్లో గవర్నమెంట్ ఆసుపత్రిలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ దొంగిలించిన వస్తువులను సమానంగా పంచుకొని వాటిని వారివారి ఇండ్లలో దాచిపెట్టుకొని బాటరిని ఇల్లందులో అమ్మటానికి వెళ్తుండగా పట్టుకొని విచారించగా మిగతావారి వివరాలు కూడా తెలుపడంతో వారిని పట్టుకొని దొంగలించిన సొత్తును రికవరి చేసి ఎడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్పి చెన్నయ్య తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన బయ్యారం ఎస్సై రమాదేవి, పోలీస్‌సిబ్బంది, గార్ల ఎస్సై బి.వెంకన్న, సిబ్బంది, ఐటికోర్ టీంకు జిల్లా అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రమణబాబు, సిఐ బాలాజీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దాడువాయి కార్మిక సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం

**నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రబాతవార్త**



నర్సంపేట వ్యవసాయ గ్రేన్ మార్కెట్లో పనిచేస్తున్న దాడువాయి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం దాడివాయి యూనియన్ (బిటిఆర్‌టియు అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ప్రతి రెండు సంవత్సరాలకు మార్కెట్‌లో పని చేస్తున్న దాడువాయి కార్మికులకు గెజిట్ ప్రకారం తూకం రేట్లు పెరుగుతాయి ఆ గడువు పూర్తాయి ఒక సంవత్సరం అయినా తూకం చార్జిలు పెంచలేదని అన్నారు.మక్కల సీజను ప్రారంభమైనందున మార్కెట్లో అర్థిదారులు రైతులకు ఉదయం 11 గంటలకే మక్కల కుప్పలు పాట పెట్టడం వలన ఎక్కువ మాచర్ రావడం వల్ల కొంతమంది రైతుల కుప్పలు నామంలో పడడం జరుగుతుంది మళ్లీ మధ్యాహ్నం 3 గంటలకు రెండోసారి పాట పెట్టాలని కోరడం జరిగింది.సాయంత్రం మ్యాచర్ వచ్చిన వాటిని నాములో వేయకుండా బిల్టిగా వ్యాపారులు మళ్లీ ఖరీదారులకు ఇవ్వడం జరుగుతుంది.బిల్టిల వల్ల రైతులకు కార్మికులకు చాలా నష్టం జరుగుతుందని తెలిపారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత మార్కెట్ కార్యదర్శికి ఫోన్లో మాట్లాడి అర్తి వ్యాపారులు కార్మిక సంఘాల ప్రతినిధులతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.వెంటనే స్పందించిన కార్యదర్శి సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, దాడువాయి సంఘం రాష్ట్ర నాయకులు పెరమండ్ల రవి, అధ్యక్షులు గణిపాక సంజీవ, కార్యదర్శి ఎర్రబెల్లి మల్లయ్య, కోశాధికారి కీసరి రాజీవ్, సార కనుకయ్య, మాదాసి సదానందం, గోనెల మల్లయ్య, పొలబోయిన జగన్మోహన్, కీసరి వీరయ్య, మామిడాల కుమారస్వామి, బోయిని మహేష్, సదాశివుడు పాల్గొన్నారు.

## గౌస్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

ఎంసిపిఐయు అఖిల భారత ప్రధాన కార్యదర్శి మహ్మద్‌గౌస్ ద్వితీయ వర్ధంతి స్థూప ఆవిష్కరణ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి దామ సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండు అవరణంలో వర్ధంతి సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం సాంబయ్య మాట్లాడుతూ ఎంసిపిఐయు అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన మహ్మద్ గౌస్ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడిన మహా నీయుడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలకు విజయవంతం చేయాలని కోరారు. ఇందులో పార్టీ సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, మహేందర్, రాజు, సాంబయ్య, గోపి, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**నల్లబెల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన లకిడె రమేష్ మృతిచెందగా ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి శుక్రవారం పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, కార్యదర్శి నల్లగొండ సుధాకర్, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మండలంలోని తోపనగడ్డతండా గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బాదావత్ అంజి గుగులోతు శివ ఆధ్వర్యంలో 8 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అనుకూలంగా ఉంటుందన్నారు.పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, గ్రామ పార్టీ అద్యక్షులు ఓర్సు బాలు, ఉపాధ్యక్షులు బీములు, ప్రధాన కార్యదర్శి జయరామ్, ఉన్నారు.

## సమాచార హక్కు చట్టం మండల కమిటి ఎన్నిక

**చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టం నూతన మండల కమిటిని శుక్రవారం ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ రాష్ట్ర అద్యక్షులు ఎనిగెంట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి అంజనేయుల ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్, జిల్లా యూత్ అధ్యక్షులు రాజు, గౌరవ సలహాదారులు హింగ్యే సత్యనారాయణ ఆధ్వర్యంలో కమిటిని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా గోపు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జాటోతు యాకుబ్, ప్రధాన కార్యదర్శిగా కూస సుదర్శన్, కార్యదర్శిగా గుగులోతు అమృనాయక్, కోశాధికారిగా ఎడ్ల రాజిరెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే యూత్ అధ్యక్షులుగా దాసరి రాము, ఉపాధ్యక్షులుగా దారవత్ రమేష్, ప్రధాన కార్యదర్శిగా చెలుకలపల్లి రాజు, నెక్కొండ మండల యూత్ కన్వీనర్‌గా మధుసుధన్‌లు ఎన్నికయ్యారు.




0602 రైటప్: పరిశీలిస్తున్న సిఐ

పాతముగ్ధుంపురంలోని కిరాణం షాపులో చోరి

చెన్నారావుపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

గుర్తు తెలియని వ్యక్తులు కిరాణం షాపులో చోరికి పాల్పడిన సంఘటన మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ననుమాస వీరస్వామి, ప్రధాన రహదారి చెంతనే కిరాణం షాపు నడుపుతున్నారన్నారు. రోజు మాదిరిగానే గురువారం రాత్రి షాపు మూత వేసి ఇంటికి వెళ్లారన్నారు. శుక్రవారం షాపు వద్దకు రాగా తాలాలు పగుల గొట్టి గేటు తీసి ఉండటంతో ఆందోళనకు గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తి కర్ర సహాయంతో షెటర్‌ను లేపి ఇంట్లోకి చొరబడ్డారన్నారు. షాపులో ఉన్న నగదు రూపాయలు 7వేలతో పాటు మరికొంత సామాగ్రిని దొంగలించారన్నారు.

పోలీస్ సిబ్బందిపై సిఐ మండిపాటు....

కాగా నెక్కొండ సిఐ వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించారు. సదరు వ్యక్తి షాపులోకి చొరబడటం, అక్కడే ఉన్న సీసీ కెమెరాల్లో నమోదైంది. ఆ దృశ్యాలు చూసిన సిఐతో పాటు పలువురు ఆశ్యర్యపోయారు. లోపలికి వచ్చిన వ్యక్తి బట్టలన్ని విప్పి కేవలం అండర్ వేయర్ మాత్రమే ఉన్నట్లు కనిపిస్తుంది. సదరు వ్యక్తి లోపలికి వచ్చి వెళ్లిన దృశ్యాలన్ని సీసీ కెమెరాలో నమోదయ్యాయి. కాగా ఈ ఘటన జరగడం పట్ల స్థానిక పోలీస్ సిబ్బందిపై మండిపడ్డారు. కనీసం రాత్రి పూట పెట్రోలింగ్ నిర్వహించకుండా ఏం చేస్తున్నారని చివాట్లు పెట్టారు. పోలీస్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్నప్పటికి రాత్రిపూట ఇలా జరగడం ఆశ్చరంగా ఉందన్నారు. ఇటీవల మండలంలో వరుస ఘటనల పట్ల సిఐ అసహనం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వ్యవహరించడం మంచిది కాదన్నారు. కాగా బాధితుడు రాజ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పేర్కొన్నారు.

0301, 0302 రైటప్: బస్సులో వెళుతున్న దృశ్యం

హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట రూరల్ మండలం నుండి హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంకు ప్రభుత్వ అధికారులు ఆర్‌డివో, తహసీల్దార్, మున్సిపాలిటీ కమిషనర్, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణలతో కలిసి శుక్రవారం బస్‌లో మండల ప్రతినిధులు వెళ్లారు.ఈ కార్యమ్రంలో న్యాయవాది మోటూరి రవి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి దౌడు రవి, నర్సంహారావు, ఆకులపెల్లి మల్లేషం, కొనకటి రవి, బారాపాక భస్కర్, చేరిపెల్లి రాజు, మిట్టగడుపుల తిపుపతి, బరిగేల నవీన్, ఉల్లేరావు సాంబయ్య, చిన్నపెల్లి నర్సింగం, దుడేల ప్రకాష్, యశోద నర్సింగం, ఎల్లయ్య, సతీష్, అమీన్, కట్టస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

ప్రపంచ మేదావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట పండుగకు మండలంలోని అన్ని గ్రామాల వివిధ సంఘాల నాయకులు శుక్రవారం హైదరాబాద్‌కు బయలు దేరారు. మండల కేంద్రంలోని హైదరాబాద్‌కు వెళ్లే బస్సులను స్థానిక తహసీల్దార్ దూలం మంజుల ఎంపిడివో విజయ్‌కుమార్‌లు ప్రారంభించారు. విగ్రహ ప్రారంభ కార్యక్రమానికి వెళ్లే నాయకులకు భోజన వసతి, మంచినీటి వసతిని ఎలాంటి లోటు పాట్లు లేకుండా సిద్ధం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, దళిత సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

0402 రైటప్: లడక్ టీమ్

మండల సమాఖ్యను సందర్శించిన లడక్ టీమ్

నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

కాశ్మీర్‌లోని లడక్ ప్రాంతానికి చెందిన కొంత మంది సభ్యులు మండలంలో నిర్వహిస్తున్న ఐకేపి కార్యక్రమాలు తెలుసుకునేందుకు ఆదర్శ మండల సమాఖ్యను సందర్శించారు. ఈ నెల 9న వచ్చిన టీమ్ సభ్యులు నేటి వరకు మండలంలోని ముత్తోజిపేట, నాగుర్లపల్లి తదితర గ్రామాల్లోని గ్రామైఖ్య సంఘాల పనితీరును పరిశీలించారు. ఎంఎస్‌లో జరిగే సమావేశాలు పొదుపులు, అప్పులు, వడ్డీలు, నాయకత్వ మార్పిడి కమిటీల పనితీరు జీవనోపాధులు, సంస్థగత నిర్మాణం ఆధాయ అభివృద్ధి కార్యక్రమాలు, స్త్రీనిధి, బ్యాంకు లింకేజి రీపేమెంట్స్ తదితర అంశాలపై కేస్ స్టడీ నిర్వహించారు. వీరితో స్థానిక ఎంఎస్ కమిటీ సభ్యులు ఏపీఎం మహేందర్, ఎంఎస్ అధ్యక్షురాలు వీణ, కార్యదర్శి శ్వేత, కోశాధికారి కవిత తదితరులు ఉన్నారు.

# కాటారం వార్త

## అక్రమ ఇసుక దందాపై అటవీ అధికారుల దాడులు

**-నాలుగు ఇసుక ట్రాక్టర్లు సీజ్**

మల్హర్‌రావు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



కొయ్యూర్ అటవీశాఖ అధికారి కిరణ్ కుమార్ ఆదేశాలతో తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణాపై అటవీ శాఖ అధికారులు శుక్రవారం అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. మండలకేంద్రమైన తాడిచర్ల బీట్ పరిధిలోని దేశబంధం మానేరు పరివాహక ప్రాంతం నుంచి రాత్రి వేళల్లో అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా భూపాలపల్లి మండలం నేరేడుపల్లి, కొంపల్లి గ్రామాలకు అక్రమ ఇసుక వ్యాపారులు ఇసుక దందారు యధేచ్ఛగా సాగిస్తున్నారనే సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు మాటువేసి నాలుగు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని సీజ్ చేసి కొయ్యూర్ అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లుగా సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత నాలుగేళ్లలో ఇప్పటికీ 250ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లుగా తెలిపారు. అక్రమ ఇసుక దందాకు ముకుతాడు వేసేందుకు తనవంతుగా ప్రయత్నం చేస్తున్నట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో బీట్ అధికారులు మహేందర్, విష్ణువర్ధన్, అంజలి, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిర్యాదు మేరకు కేసు నమోదు

మహాముత్తారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

పొలం దగ్గర చెలరేగిన మనస్పర్థలతో, క్షనికావేశంలో మండలంలోని బోర్లగూడెంకు చెందిన లింగంపల్లి సాంభయ్య అనే వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఈమేరకు మృతుడు సాంభయ్య భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతునికి కుమారుడు, ఇద్దరు కూమార్తెలు ఉన్నట్లు తెలిపారు.

## రామంజపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

వెంకటాపూర్, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలోని రామంజపురం గ్రామంలో డా. బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు నిమ్మల తిరుపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ తమ్మేటి రాజిరెడ్డి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీను, యువజన సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శప్రాయుడు అంబేద్కర్

**-మండలాల్లో ఘనంగా**

**అంబేద్కర్ జయంతి వేడుకలు**

కాటారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

అందరికీ ఆదర్శప్రాయుడు అంబేద్కర్ అని పలువురు వ్యక్తలు కొనియాడారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మల్హర్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల్లో శుక్రవారం ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయుడని పలువురు వ్యక్తలు కొనియాడారు.





-మల్హర్‌లో.. : హ్యూమాన్ రైట్స్ ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల మండలి(ఎన్‌హెచ్‌ఆర్సీ) మండల కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన తాడిచర్లలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 142వ జయంతి వేడుకలను ఎన్‌హెచ్‌ఆర్సీ మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి జంబోజు రవీందర్, ఎన్‌హెచ్‌ఆర్సీ సభ్యులతో అన్ని వర్గాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

-రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో..: మండలకేంద్రమైన తాడిచర్లలో టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, ప్యాక్స్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ బండి ఆరజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వర్ రావు, ఎమ్మార్పీఎస్ నాయకులు కేసారపు నరేష్, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు కేసారపు నరేష్, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు కుంభం రాఘవ వరెడ్డి, ఉపసర్పంచ్ ఇందారపు చంద్రయ్య, నాయకులు పోలోజు సత్య నారాయణ, కోట రవి, అక్కపాక సమ్మయ్య, అర్ని సత్యనారాయణ, ఇందారపు శివ కుమార్, ప్రభాకర్, కేసారపు చంద్రయ్య, గుమ్మడి రవి, వార్డు సభ్యులు ఇందారపు సది, కుంట సదానందం, ఆయా పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మంగపేట మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**హాజరైన ఏఎస్పీ, ధళిత**

**సంఘాలు, ప్రజా ప్రతినిధులు**

మంగపేట ఏప్రిల్14, ప్రభాతవార్త

మంగపేట మండలంలో 132వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఏటూర్‌నాగారం ఎఎస్పీ కోరారు. కమలాపురంలో అంబేద్కర్ ఉత్సహ కమిటీ అధ్యక్షులు పరికి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఏటూర్‌నాగారం ఎఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హాజరై పూలమాల వేసి కేక్ కట్ చేశారు. మంగపేట మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ములుగు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతమాత ముద్దుబిడ్డ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆలోచించి రాజ్యాంగాన్ని నిర్మించారని ధనికుడైనా, పేదవాడైనా ఒక్కటే అని ఓటు హక్కు కల్పించి సమానత్వాన్ని చాటారని. సమ సమాజ స్థాపనే ధ్యేయంగా అన్ని వర్గాల రాజ్యాంగ ఫలాలను అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మంగపేట పిఏసిఎస్ చైర్మెన్ తోట రమేష్, కాంగ్రేస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ఉపాధ్యక్షులు గాదె శ్రావణ్, ప్రధాన కార్యదర్శి కారుబోతుల నర్సయ్య గౌడ్, ఎంపెల్లి సమ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రా కిషోర్, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదయతుల్లా, ఈకార్యక్రమంలో ధళిత సంఘాల నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి బాసరకాని హరిక్రిష్ణ, ఏంపెల్లి సమ్మయ్య, గుల్లగట్టు విజయారావు, ఈరునూరి రవిందర్, ఎడ్ల నాగయ్య, పాలమాకుల సోమనర్సయ్య, సూర్యారావు, కమలాపురం గ్రామ అధ్యక్షులు గాజర్ల రాజు, కార్యదర్శి గోలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.స

# గోవిందరావుపేట మండల వ్యాప్తండా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పసర గ్రామపంచాయతీ సర్పంచ్ ముద్దబోయిన రాము ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండలం ప్రజా పరిషత్, కార్యాలయంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి హాజరై, భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడన్నారు. ప్రభుత్వ ఫలాలందరికీ చెందాలని, సామాజికంగా, ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, సురేష్, వున్నం, చందర్‌రాజ్‌కుమార్, సునీత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

ప్రభాతవార్తప్రతినిధి -హన్మకొండ




స్థానిక అంబేద్కర్ భవన్ నందు రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి మహోత్సవాలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ నగర సిపి ఎవి రంగనాథ్, జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మరియు ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో :** భారతరత్న అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్‌రావు, బీసీ జాక్ చైర్మన్ తిరుణహరి శేషు, బీసీ స్టడీ ఫోరం వ్యవస్థాపక చైర్మన్ నాయిని నరేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

**బిజెపి ఆధ్వర్యంలో :** బాబా సాహెబ్ డా. బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ బిజెపి నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కల్లకుంట్ల రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు చేయాలని, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని లీకేజిలో నష్టపోయిన విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రూ.1లక్షల నష్టపరిహారం ఇవ్వాలని మంత్రి వర్గం నుండి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంకిడి మనోహర్‌రెడ్డి, మాజీ మంత్రి డా. విజయర రామారావు, జిల్లా ఇంచార్జి డా. వి. మురళీధర్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్తినేని దర్మరావు, కన్నబోయిన రాజయ్య, ఏనుగుల రాకేష్‌రెడ్డి, దరువు ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

**సిఐటియు ఆధ్వర్యంలో :** డా. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగింది. సిఐటియు హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రంలో తెలంగాణ ఆల్ షాప్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, ప్రధాన కార్యదర్శి వైనాల మహేందర్, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, హోటల్ సంఘం డి. భద్రయ్య, తలకోన కుమార్, నీరజ, అరుణ, డీ. కారుణ్య, ఆర్. సదానందం, శివ, అనిల్, రాజు, సతీష్, షాపు గుమసాస్తులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో : హన్మకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రధాన కార్యదర్శి గంగిడి శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు దయాన్ శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయనదేశానికి అందించిన సేవలను కొనయాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఊపరి శంకర్, జన్ను పద్మ, జెజె స్వామి, చింత నిఖిల్‌కుమార్, దండు మోహన్, జాయింట్ సెక్రటరీలు మంద విజేందర్, అజ్మీర కిరణ్‌సింగ్, ఇందిరా, విశాలి, చల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బలగం మొగిలయ్యను పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



ఎన్నో కుటుంబాలను కలుపుతున్న బలగం సినిమాలో..నా తోడుగా నా తోడు ఉండి అనే పాట పాడిన బుడగ జంగాల కళాకరుడు, కిడ్నీ సంబంధ సమస్యలతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న మొగిలయ్యను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి వారి కుటుంబానికి భరోసా కల్పించారు,మొగిలయ్య వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని,మంచి వైద్యం అందిస్తున్నాం అని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి మొగిలయ్య ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. వారికి మంచి వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. మొగిలయ్యను కలిసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు సాంబారి సమ్మారావు, బుడిగ జంగాల సంఘం నాయకుడు చింతల యాదగిరి, సీఎంఓఎస్‌డి డాక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచదేశాల దార్శనీకుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్

**- ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి**

*సంగెం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :*

భారతదేశ రాజ్యాంగ రూపకర్త అయిన డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ప్రపంచ దేశ్యాల దార్శనీకుడిగా కీర్తింపపడ్డారని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ రక్షాక్షరాల సిద్ధాంతి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సంగెం మండలకేంద్రంతోపాటు తీగరాజుపల్లి, సంగెం, గవిచర్ల తదితర అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ఎల్గూర్ రంగముపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు గావించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ధర్మారెడ్డి విగ్రహావిష్కరణ గావించి పాలాభిషేకం చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక సర్పంచ్ పోతుల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ



భారత రాజ్యాంగ స్పూర్తిప్రధాత అంబేద్కర్ ఆశించిన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు కూడా అనుసరించే దిశగా అడుగు వేస్తున్నాయని అంబేద్కర్ ఆలోచన విధానమే ప్రపంచ దేశాల్లో భారతదేశముకు ఆయుపట్టువుగా నిలిచిందని, అంబేద్కర్ ఆశయ సిద్దిని భారత ప్రభుత్వాలు కొనసాగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన వ్యక్తపరిచారు. ప్రత్యేక తెలంగాన రాష్ట్రం తెచ్చుకున్నాక రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం పాటుపడుతూ దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిల్పాడని, ప్రపంచదేశాలే గర్వించదగ్గ 125అడుగుల ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహం ప్రతిష్ఠించి ఆవిష్కరించడం, తెలంగాణ కీర్తి ప్రతిష్టతలు పెంచిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుక్కమల్లయ్య, మండల రైతుసమితి అధ్యక్షులు కె. నరహరి, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీడీవో కొమురయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రంగరాజు నర్సింహాస్వామి, ఎంపీటీసీలు పద్మ శ్రీనివాస్‌గౌడ్, ఎం. మల్లయ్య, స్థానిక అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఇ. మొగిలయ్య, సర్పంచ్‌లు పి. సాగర్‌రెడ్డి, డి. రమాశ్రీనివాస్, కరజుగుత్తర రమాగోఆల్, మాజీ ఎంపీపీ దొనికక మల్లయ్య, మండల నాయకులు పి. సారంగపాణి, బి. రమేష్, జి. లవకుమార్, ఎం. మోహన్, జి. ఏలియా, ఇమ్మడి ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర ఆలయ అభివృద్ధికి విరాళం

*పర్వతగిరి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి సోమారం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ కుమారుడు చిన్నం రామారావు తాత హనుమంతరావు జ్ఞాపకార్థం రూ. 2,00,116లను పర్వతగిరి గీత పారిశ్రామిక సహకార సంఘానికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుల్లూరు సారయ్యగౌడ్, అధ్యక్షుడు రంగుకుమార్‌గౌడ్, కార్యదర్శి తీగల వీరస్వామిగౌడ్, డైరెక్టర్లు కక్కెర్ల యాకాంబరంగౌడ్, దొనికేనీ దయాకర్‌గౌడ్, మడ్డి వెంకటేశ్వర్లుగౌడ్, మేరుగు వెంకన్న, గౌడ్గిరిగాని యాకన్న, మహేష్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీణ వర్గాల సంక్షేమం కోసం పోరాడిన యోధుడు అంబేద్కర్

**-రిటైర్డ్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కేసిఆర్ నాగరాజ్**

**-అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్**

*రాయపర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన యోధుడు డాక్టర్. బిఆర్ అంబేద్కర్ అని రిటైర్డ్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కేసిఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మండలంలోని గన్నారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని విగ్రహ దాత



డాక్టర్ జన్నపురెడ్డి శ్రీరామ్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్. బిఆర్ కుల నిర్మూలనపై అంటరాని తనంపై పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశ సాధన కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం డాక్టర్ జన్నపురెడ్డి శ్రీరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించారు. డాక్టర్ శ్రీరామ్‌రెడ్డి తన సొంత ఊరు అయిన గన్నారం గ్రామంలో అంజనేయ స్వామి దేవాలయం నిర్మాణంతో పాటు గ్రామస్థుల సౌకర్యార్థం గ్రామంలో మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి గ్రామస్తులకు అండగా ఉన్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల భాస్కర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెల్లోజు సర్పంచ్ పెద్దాపురం, గడ్డం సునీల్, గడ్డం భాస్కర్, జనగాం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుద్దుని విగ్రహానికి భూమి పూజ చేసిన ఎంపిపి

*రాయపర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త*



మండలం లోని తిర్మలాయి పల్లి గ్రామంలో డా. బి. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా గౌతమ బుద్దుని విగ్రహానికి ఎంపిపి జినుగు అనిమిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, వార్డు మెంబర్లు బండి కుమార్, వశపాక కోమల, వశపాక రవి, అంబేద్కర్ యూత్ నాయకులు వశపాక విజయ్‌కుమార్, వంగాల మహిపాల్, యువజన యూత్ నాయకులు దోమల నవీన్, గజవెల్లి రాజు, గడ్డం నరేందర్, మడిపెద్ది నాగార్జున, బండి రాజు, జేఏసీ తెలంగాణ జిల్లా ఇంచార్జి బరిగల బాబు, సామాజిక కార్యకర్త వశపాక సుధాకర్, గ్రామస్తులు, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గజవెల్లి శేఖర్, బండి ఎల్లాగౌడ్, దొంతరబోయిన సోమయ్య, అంజయ్య, బాషబోయిన కుమార్, దోమల కుమార్, దోకుడు సోమేందర్, మేరు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు







### -వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, గొప్ప సంస్కర్త,రాజ్యాంగ రూపశిల్పి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురష్కరించుకుని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఇంత గొప్పగా జరుపుకుంటున్న సందర్భంగా మీ అందరికీ నా శుభాకాంక్షలు.ఈ రోజు వారు ఇచ్చిన స్ఫూర్తే చిన్న రాష్ట్రాల సాధనైంది అని అన్నారు.వారు వేసిన అడుగుల్లోనే, వారు ఇచ్చిన రాజ్యాంగ పరిధిలో దేశ మానవాళి నడుస్తుంది.వారి ద్వారా ప్రపంచంలోని అన్ని దేశాలలో ఒక్క భారతదేశం అభివృద్ధి పథంలో పరిగెడుతుందని అన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి జీవితం నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం,భారతధేశంలోనే అంబేద్కర్ గారిని గౌరవించిన ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమని అన్నారు.దళితులను అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేసీఆర్ సర్కార్ అమలు చేయడం జరుగుతుంది. దళితబంధు దేశంలోనే అత్యంతమైన గొప్ప పథకంగా గుర్తింపు పొందిందనీ అన్నారు.త్వరలో నర్సంపేట పట్టణంలో రూ.10 లక్షలతో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.అంబేద్కర్ రాజ్యంగంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.అదేవిధంగా శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురష్కరించుకుని హైదరాబాద్ నడిబొడ్డున దేశంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్, క్లస్టర్ బాధ్యులు నల్లా మనోహర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఎస్సి సెల్ అధ్యక్షులు, సభ్యులు, దళిత సంఘాల నాయకులు, గ్రంథాలయ డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ దూలం మంజుల, ఎంపిడివో విజయ్‌కుమార్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మాజీ ప్రదాప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు వేర్వేరుగా ఆ మహానుభావుని విగ్రహానికి పూలమాల పూలమాల వేసి ఘన నివాళి అర్పించడంతో పాటు ఆయన ఘనతలను గుర్తు చేసుకున్నారు.

### ఖానాపురంలో....

అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

### నెక్కొండలో...

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి కోరారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

### దుగ్గొండిలో....

భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎంఆర్వో సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో శుక్రవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మంద అనిల్, కొనకటి భాస్కర్, బిక్షపతి, చేరాలు, మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు నాగెల్లి కొమురయ్య, తడుక కౌసల్య, నాగెల్లి భాస్కర్, కుసుంబ బాబురావు, రాయబోస్, గటిక మొగిళి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చపలర్తి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నివాళ్లర్పించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మదిరె గ్రామం నుండి నర్సంపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు ఎలగొండ రాములు, పంచశీల జెండాతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌టియు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు న్ను బాబు, ఈటెల రాము, అశోక్, ఎలకంటి కుమారస్వామి, కూనూరి సతీష్‌కుమార్, అశోక్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్, రమేష్, కక్కెర్ల శ్రీనివాస్, రామ్మోహన్, రాజేందర్‌కుమార్, స్వామి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో...

భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. 132వ జయంతిని పురస్కరించుకొని ఎంఆర్‌పి ఎస్, పాతముగ్ధంపురం గ్రామ ఉపసర్పంచ్ మేకల సదయ్య, అలువాల శ్రీనివాస్‌ల ఆధ్వ ర్యంలో వేడుకలు నిర్వహించారు. గ్రామసర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి వనపర్తి మల్లయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్‌లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కాగా మండలంలోని వివిధ గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అమీనాబాద్‌లో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, లింగాపురంలో సర్పంచ్ తప్పెట రమేష్, అక్కల్‌చెడలో గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, లింగిరిలో సీపిఎం మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, పాపయ్యపేటలో దళిత శక్తి ప్రోగ్రామ్ మండల అధ్యక్షులు అలువాల శ్రీనివాస్, తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో అంబేద్కర్ పొదుపు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కొమ్ముల కిరణ్, మంద నరేష్, చెన్నారావుపేట గ్రామ రాజీవ్‌నగర్ కాలనీలో మండల యువ నాయకులు కంది కృష్ణచైతన్య, యూత్ అధ్యక్షులు మందుల సాగర్, పాపయ్యపేటలో గౌడ సంఘం కార్యదర్శి కత్తి స్వామిగౌడ్‌లచేసి స్వీట్లు పంపిణి చేశారు.

# సంక్షేమ హాస్టళ్లను పట్టించుకోని పాలకులు

**నల్లబెల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్లను పాలకులు పట్టించుకోక పోవడంతో అధ్వాన్యంగా మారుతున్నాయని ఏఐఎఫ్‌డిఎస్ నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్త నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను సందర్శించిన నాగరాజు పలు సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్‌లోని గదులు శిథిలావస్థకు చేరుకున్నాయని దీంతో విద్యార్థులు గదుల్లో పడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని కొన్ని చోట్ల పైకప్పు నుండి బిచ్చలు రాలిపడుతున్నాయన్నారు. హాస్టల్ ఆవరణంలో చెతా చెదారం పేరుకుపోవడంతో పాటు మరుగుదొడ్ల సమస్య నెలకొని ఉందని ఆయన పేర్కొన్నారు. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికి సంబందిత అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడం పట్ల అంతర్యం ఏమిటని ఆయన సూటి ప్రశ్న వేశారు. ఇంచార్జి అధికారుల నిర్వాహణ వల్లే



ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే సంబందిత శాఖాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి సంక్షేమ హాస్టళ్లను కాపాడాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు పాల్గొన్నారు.




## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌విందు

- లౌకికవాదంతో ప్రజలందరు మెదులుకోవాలి
- మతోన్మాదులను తరిమికొట్టాలి
- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

కుల, మత బేదాలు లేకుండా పాల్గొనే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం 22వ డివిజన్‌లో తాజ్ కుర్షిదా మసీద్‌లో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ ఆధ్వర్యంలో రంజాన్ పవిత్రమాసాన్ని పురస్కరించుకొని ముస్లింలతో కలిసి ఇఫ్తార్‌విందులో పాల్గొని రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వస్తే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీలు ఇచ్చిన ముస్లిం మైనార్టీల ఓట్లు దండుకొని కేసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలను అణిచివేస్తూ అన్నతమ్ముళ్ల కలిసి ఉండే హిందూ ముస్లింల మధ్య మత విద్వేషాలను పెంచుతూ ఎన్నికల్లో లబ్ధి కోసం ముస్లింలను అణిచివేసే కుట్ర చేస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనాధి నుండి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తోడ్పడిందని మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రిజర్వేషన్లు కల్పించి ఉన్నత విద్య అవకాశాలు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేసిందని, జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ దేశం కోసం ప్రజలందరు ఒకే తాటిపైకి రావాలని మత విద్వేశాలు విడనాడి మతోన్మాధులను తరిమికొట్టే దేశ ప్రజలు ఐక్యమత్యంతో ఉండాలని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. రానున్నది కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెషన ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వంఓల ముస్లిం మైనార్టీలకు అధిక ప్రధాన్యత ఉంటుందని వారి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షులు ఎస్డీ ఆఫీజ్, ఉపాధ్యక్షులు జలీలుద్దీన్, మత పెద్దలు ఖలీల్, అఖిల్‌పాషా, సాదిక్ పాషా, రషీద్‌పాషా, మొహబూబ్, బాషా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరమర్శించిన ఎమ్మెల్యే పెద్ది

**దుగ్గొండి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**



మండలంలోని పోనకల్ గ్రామానికి చెందిన బొమ్మగాని సమ్మయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళ వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి బండి జగన్నాథం, సూరావు రాజేశ్వర్‌రావు, రాంబాబు, సంజీవరావు, పిల్లల వేణు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట

**- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు - అణగారిన వర్గాల ఆశాదీపం**

**డా.బిఆర్ అంబేద్కర్ - అంటరాని తనం,అస్పృశ్యత రూపుమాపిన గొప్పవ్యక్తి -**

**ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**





**ములుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**
భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు డా. బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరు హర్శించదగ్గ విషయమని ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. డా. బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ములుగు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ నిలువెత్తు చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల కేసిఆర్‌కు ఉన్న గౌరవాన్ని నూతన సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరు పెట్టి, 125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేసి చాటుకున్నారని ఎంపీపీ తెలిపారు. అంబేద్కర్ భారత రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తిని, పేదల అభ్యున్నతికి కృషిచేశాడని, సమాజంలో నెలకొన్న అంటరాని తనం, అస్పృశ్యత నిర్మూలనకు ఎంతగానో పాటుపడ్డాడని ఆమె పేర్కొన్నారు. భారతదేశం గర్వించదగ్గ వ్యక్తని, ఆయనను రాష్ట్ర ప్రజలు ఆదర్శనీయంగా తీసుకోవాలని ఆమె కోరారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఆధారంగానే సిఎం కేసిఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారని అన్నారు. అలాగే ములుగు జిల్లా ఏర్పాటు చేయడంలో కూడా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే పరిపాలన వికేంద్రీకరణ అనే అంశం దోహదపడిందని ఆమె తెలిపారు. దళితుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వంద శాతం సబ్సిడితో దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టి దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఆమె పేర్కొన్నారు. నేటి యువతీ యువకులు అంబేద్కర్ ఆశయాలకు అణుగుణంగా తమ భవిష్యత్తు మార్చుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించారు

**-చిట్టిమల్ల సమ్మయ్య**



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**
మంగపేట మండలంలో పలు గ్రామాలలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్స వాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండలంలోని పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి చిట్టిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అంబద్కేర్ స్ఫూర్తితో నాడు తెలంగాణ సమాజంలో భావ చైతన్యాన్ని రగిలించి స్వరాష్ట్ర సాధన ఉద్యమాన్ని శాంతియుత మార్గంలో నడిపించి రాష్ట్రాన్ని సాధించారన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకోవడంతోపాటు రాజధాని నడిబొడ్డులో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో మహోన్నతమైన విజ్ఞన మూర్తి అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తిని ఇవ్వడంతో పాటు వారి గొప్పతనాన్ని మరోసారి ప్రపంచానికి తెలియజేసేలా చేశారన్నారు. నేడు భారత ప్రజస్వామ్యం ఉన్నత స్థాయిలో ఉన్నదంటే అది అంబేద్కర్ కృషి ఫలితం అని తెలియజేశారు. సమాజంలో ప్రతి వ్యక్తికి ఒకే ఓటు ఒక ఓటుకు ఒకే విలువ అంటూ అన్ని వర్గాల ప్రజలకు సమాన ఓటు హక్కును కల్పించిన గొప్ప దార్శనికుడు అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు తీసుకొని అమలు చేస్తున్నారని తెలియజేవారు.

## నేడు కమలాపురం సాయిబాబా ఆలయంలో వార్షికోత్సవం

**సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం**

**మంగపేట ఏప్రిల్14, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని కమలాపురంలో శ్రీషిరిడీ సాయిబాబా ఆలయాన్ని నిర్మించి 12సంవత్సరాలు పూర్తై 13వ సంవత్సరంలోకి అడుగుపెడు తుండటంతో దీనికి ఆలయ కమిటీ వారు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయం చుట్టూ విధ్యుత్ కాంతులు ఏర్పాటు చేశారు.నేడు ఉదయం 5గంటలకు కాగడ హారతి, 7గంటలకు పుణ్యాహవచనం, 8గంటలకు నవగ్రహ మండపారాధన, 8.30గంటలకు హాన్యాస పూర్వక రుద్రాభిషేకం అర్చనాధి కార్యక్రమం, 10.30దేవాలయ అభివృద్ధికి నవగ్రమ హోమం, లక్ష్మీగనపతి హోమం, మధ్యాహ్నం 12గంటలకు హారతి అనంతరం మహా అన్నధాన వితరణ, జరగనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు చుండూరు రామసుబ్బారావు శర్మ, ఆలయ కమిటీ వారు తెలిపారు. మండలంలోని భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పచ్చా శేషగిరిరావు, చింతా పున్నారావు, నల్లూరి పద్మారావు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**
రామంజపురంలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘము నాయకులు అసంపెల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం, పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గ్రామసర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీను, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు నిమ్మల తిరుపతి, యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపురంలో జిల్లా స్థాయి క్రీడలు

**-9 మండలాలకు చెందిన టీంలు పాల్గొనే**

**-రెండు జిల్లాల నుండి 120 టీముల క్రీడాకారులు ఆడిరి**

**-గ్రామపెద్దల ప్రోత్సహమే క్రీడాకారులకు ఉత్సాహం**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**



తాడ్వాయి మండలంలోని భూపతిపురం గ్రామంలో వాలీబాల్ క్రీడలను నిర్వహిస్తున్నారు. మునుపెన్నడూ లేని విదంగా జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించడం సంచలనం అయ్యింది. ములుగు జిల్లాలోని 9 మండలాల నుండి టీంల ఎంట్రీ ఫీజు కట్టి ఆటల్లో పాల్గొన్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు జిల్లాల నుండి భారీ స్థాయిలో టీంలు పాల్గొనడం ఆదివాసీ సంఘాలు, ఉద్యోగ సంఘాల నుండి ఆసక్తిని కనబరుస్తున్నారు. గ్రామపెద్దలైన బడే రాంబాబు, పల్లడి లక్ష్మయ్య, తాటి మల్లయ్య, యూత్ ప్రెసిడెంట్ పాయం కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇంటింటికి తలా వంతుగా చందా వేసుకుని యువ క్రీడాకారులను ప్రోత్సహించారు.దీంతో క్రీడలకు సన్నద్ధమైన యువకులు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించుటకు ముందుకు వచ్చారు. శనివారం రోజు గ్రామపెద్దలచే వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. 9 మండలాల నుండి వచ్చిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహం కనబరిచి క్రీడల్లో ఆడారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణప్రసాద్, జీసీసీ డైరెక్టర్ పులుసుం పురుషోత్తం, ఐటిడిఏ పెసా కన్వీనర్ కొమురం ప్రభాకర్ ముఖ్యఅతిధులుగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులందరూ నూతన ఉత్సాహంగా ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మూడు విధాలుగా బహుమతులు ప్రకటించారు. రూ.20,116, 15,116లు, రూ.10,116 మూడువ బహుమతిని ప్రకటించారు. క్రీడాకారులు జిల్లా క్రీడలతో పాటు జాతీయ క్రీడలకు ఎదగాలని కోరారు.

# ములుగు వార్త

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలో శుక్రవరాం రోజున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు. పసర గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్‌చారి ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ సేవలు మర్చిపోలేనివని, ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో ఎంపీటీసీ వెలిశాల స్వరూప, సింగల్ విండో డైరెక్టర్ శ్యామల జ్యోతి సమ్మిరెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ లాకావత్ చందులాల్, వరదం చందర్ రాజు, సంపోత్ రాజన్న నాయక్, భూక్య సుమలత, సామ వెంకట్‌రెడ్డి, సూడి సతీష్‌రెడ్డి, మంతోజు రాజేంద్రచారి, మిడుదుల వెంకన్న, సనగుండ్ల వెంకన్న, కొండి రమేష్, బోలోజు భద్రయ్య చారి, చంచు పూర్ణ, పసుమర్తి నాగేష్, రాసాని శ్యామ్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి రోజున

**డా.అమర్ సింగ్‌కు ఘన సన్మానం**




**ములుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**
కాకతీయ విశ్వవిద్యాలయంలో డా. బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి కార్యక్రమంలో ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్‌లో డాక్టరేట్ పొందిన ములుగు జిల్లాలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన డా. అమర్ సింగ్‌ను శాలువా, మెమొంటోతో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ప్రొఫెసర్ సుధారాణి, కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీనివాస్, యూనివర్శిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బానోతు సురేశ్ లాల్, ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ గుగులోతు హన్మంత్ నాయక్, ఎగ్జామినేషన్ కంట్రోలర్ మల్లారెడ్డి, ఎల్.పి రాజ్ కుమార్ ల చేతుల మీదుగా సన్మానం చేశారు.

## డాక్టరేట్ పొందిన విద్యార్థికి సన్మానం



**ములుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామానికి చెందిన డా. అమర్ సింగ్ ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్‌లో డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్శిటీలో జరిగిన 132 వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టిటిఎస్ఎఫ్ మరియు టిఆర్ఎస్వి తదితర సంఘాల నాయకులు శాలువా కప్పి, మెమెంటో అందించి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు



**కమలాపూరి, ప్రభాతవార్త ఎప్రిల్ 14:**
కమలాపూర్ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీలలో వెలుగులు నివపిన మహనీయుడు ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను అంబేద్కర్ నగర్ యూత్ ఆధదద్వర్యంలో శుక్రవారం ఘుడునంగా నిర్వహించారు. కమలాపూర్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నుండి సావడి వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సీఐ సంజీవ్ విగ్రహానికి పూకమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐ సంజీవ్ శ్రమవహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం అని అన్నారు. టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ రాజ్యాంగ రచనా సంఘంలో నియమింపబడిన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డాక్టర్ అంబేద్కర్ దయవల్ల వచ్చిందన్నారు. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదని గుర్తు చేశారు. నేను ఈ స్థానంలో ఉన్నానంటే దానికి కారణం బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వలన సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, అంబేద్కర్ నగర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు



**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 14:**
వరంగల్ టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో డా.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు వరంగల్ జిల్లా ఆధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేవంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేశారు. కుల, మత రహిత భారతావనికి అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల నాటి సమాజింలో ఉన్న వివక్షను పారద్రోలడానికి చేసిన పోరాటం మరువలేనిదని అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిలిచిపోతుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా, వారి అభ్యున్నతకి రాజ్యాంగంలో రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజ వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు, గద్దల రాజు, సహాయ కార్యదర్శులు తోట చంద్రరావు దుర్గారావు, రామకృష్ణ ఐసిడిఎస్ షోరూం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి, చిరంజీవి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అధ్యక్ష కార్యదర్శులు మధు, రవికుమార్ వెటర్నరీ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు సత్యనారుయణ, సతీష్ జిల్లా నాయకులు మధు గంగాధర్ రాజేందర్ మార్కెట్ ఫోరమ్ నాయకులు నర్సింగారావ్, వెంకన్న, వీరన్న, మురళి కాంట్రాక్ట్ జౌట్సోర్సింగ్ జిల్లా అధ్యక్షులు రాజేష్ కార్యదర్శి గజ్జల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
భారత రాజ్యాంగ సృష్టికర్త డా.బిఆర్.అంబేద్కర్ జన్మదినం సందర్భంగా వరంగల్ నగరం పోచమ్మమైదాన్‌లోని ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న సమానత్వం, సామాజిక న్యాయాన్ని పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం దళితవాడలో ఏర్పాటు చేసిన కేక్‌ను కటింగ్ చేసి పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## డా.అంబేద్కర్ ఆశయాలు చిరస్మర నీయం

ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావు



**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 14:**
భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్ డా.అంబేడ్కర్ ఆశయాలు చిరస్మర నీయమని ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావులు అన్నారు. డా.అంబేద్కర్ 132వ జయంతి పరస్కరించుకుని హైదరాబాద్ బంజారాహిల్స్ జీవీకే ఒన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా వివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుప్రసిద్ధ విద్యావేత్త, ప్రఖ్యాత న్యాయ కోవిదులు, ఆర్థికవేత్త, దేశ ప్రప్రధమ న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ రూపశిల్పి ఆయన దేశానికి, అణాగారిన వర్గాలకు అందించిన విశేష సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఎవివి కళాశాల దినోత్సవ వేడుకలు




**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 14:**
నగరంలోని ఎవివి కళాశాలలో కళాశాల ముగింపు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదిగా డా.చంద్రమౌళి, కళాశాల సెక్రెటరి కరస్పాండెంట్ డా.చందా విజయ్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా నూతనంగా కోర్సులు రూపోందించి విధ్యార్ధులకు అందించడం జరుగుతుందని అన్నారు. విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జీవిత లక్ష్యాలను చేరుకోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ భుజెందర్ రెడ్డి, ఢిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి సంజీవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు. డా.శ్రీధర్, సంజీవ, రవిందర్, డా.స్రవంతి, విధ్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతిలో జరిగే జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 14:**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి మండల అధ్యక్షులు బొక్క సాంబరాజు మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ పమావేశానికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ, ఎం.ఎస్.పి జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ, జిల్లా కో కన్వీనర్ రాజారపు బిక్షపతి మాదిగ పాల్గొని మాట్లాడుతూ సబ్బండ కులాల స్ఫూర్తిదాత మాదిగల మహాత్ముడు అభినవ్ అంబేద్కర్ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 17, 18 తేదీలలో తిరుపతిలో జరగబోవు జాతీయ సదస్సుకు ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలో ఎస్సీల ఏబిసిడి వర్గీంరణ చేస్తామని మాట ఇచ్చి, నేటికి వరకు అమలు చేయలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ సదస్సులో ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రాలు విన్న వించుకున్న నేటి వరకు కూడా పార్లమెంట్లో బిల్లు పెట్టకపోవడం సిగ్గుచేటని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి మండల కో ఇచ్చార్జి నమిండ్ల మాదిగ, మహేందర్ మాదిగ, మంద వీరస్వామి మాదిగ, బొక్క విజయ్ మాదిగ, ఢిల్లీ స్వామి మాదిగ, రామంచ రాజేందర్ మాదిగ, తదితరులు పాల్లొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే సతీష్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 14:**
ముల్కనూర్‌లో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రోజున అంబేద్కర్ జయంతి వేడుకలు మాడుగుల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీష్ హాజరై మాట్లాడుతూ విజ్ఞాన మూర్తి సామాజిక సమానత్వం స్ఫూర్తి దాత సామాజిక అసమానత కోసం నిరంతరం పోరాడిన ఒక గొప్ప జాతీయవాది అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవి స్థానిక సర్పంచ్ మాడుగుల కొమరయ్య జిల్లా ఎంపిటిసి ఫోరంల అధ్యక్షులు మండల సురేందర్ ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి బొల్లంపల్లి రమేష్ ముల్కనూర్ గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు శనిగరం సదానందం మండల టిఆర్ఎస్ యువత ప్రధాన కార్యదర్శి గుడిగందుల రాజు ముల్కనూర్ గ్రామ శాఖ యువత అధ్యక్షులు గుగందుల పూర్ణచందర్ జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లిలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 14:**
మండల కేంద్రలో గ్రామ పంచాచతీ వద్ద అంబేర్కర్ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ సాతూరి స్వాతి నాగరాజు ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముల్కనూర్ ఎస్సై మహేందర్ ఎంపీటీసీ సాతూరి రమ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాత రాజ్యాంగ నిర్మాత సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్ జాతీయ నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలు రమేష్ వార్డు సభ్యులు మార్పాటి శ్రీనివాస్ రెడ్డి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సాతూరి ప్రవీణ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగిరెడ్డి సుధాకర్ సంఘం కార్యదర్శి సాగంటి వెంకటేశ్వర్లు అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు సాతూరి నరేష్ పచ్చునూరి సునీల్ ఎలకపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జయంతి నిర్వహించిన కార్మిక నాయకుడు

**మామునూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 14:**



డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను బిఎన్అర్‌కెఎస్ కార్మిక సంఘం జిల్లా ప్రచాన కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి ఆద్వరనయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అన్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేశారు. కుల, మత రహిత భారతావనికి అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల నాటి సమాజింలో ఉన్న వివక్షను పారద్రోలడానికి చేసిన పోరాటం మరువలేనిదని అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిలిచిపోతుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా, వారి అభ్యున్నతకి రాజ్యాంగంలో రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారని అన్నారు.

# నిరుద్యోగ మార్చ్ యువత భవిష్యత్తుకు నాంది

### రాష్ట్ర యువత భవిష్యత్తుకోసమే నిరుధ్యోగ మార్చ్
### బంగారు తెలంగాణలో నిరుధ్యోగులకు అంధాకారం
### వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 14:** తెలంగాణ నవనిర్మాణం కోసం నేడు నిర్వహించ తలబెట్టిన నిరుధ్యోగ మార్చ్‌కు ఉమ్మడి వరంగల్ జిల్లానుండి యువకులు మేధావులు నిరుధ్యోగులు వేలాదిగా తరలి రావాలని వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎంపి బండి సంజయ్ ఆదేశాల మేరకు వరంగల్‌లో నిర్వహిస్తున్న నిరుధ్యోగ మార్చ్‌కు వేలాదిగా తరలి రావాలని వరంగల్ తూర్పులోని ఎవివి, ఎల్‌బి. కెఎంసి తదితర కాలేజీలతో పాటు బిసి సంఘాలతో ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సంధ్బంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో భంగపడ్డ నిరుధ్యోగుల భవిష్యత్తును మార్చేందుకు నిరుధ్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి లో జరిగిన అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను భర్తరఫ్ చుయాలని, నష్టపోయిన నిరుధ్యోగులకు లక్షరూపాయల తక్షణ పరిహారం చెల్లించాలని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి నిగ్గుతేల్చేందుకే ఈ నిరుధ్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని పార్టీలకు సంఘాలకు అతీతంగా నిరుధ్యోగులు యువకులు మేధావులు కవులు కళాకారులు ప్రజాసంఘాలు నగర ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రదాన కార్యదర్శి బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు డా.వన్నాల వెంకట రమణ, సముద్రాల పరమేశ్వర్, అపురూప రజినీష్, కోమాకుల నాగరాజు, కోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## డా.అంబేడ్కర్ కు ఘనంగా నివాళులర్పించిన పోలీసులు



**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఎప్రిల్ 14:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ.వి రంగనాథ్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలకు తగ్గట్లుగా మన విధులను కొనసాగించాలని, నిరుపేద వర్గాల ప్రజలకు న్యాయం అందించే విధంగా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, నిరుపేద వర్గాలకు తగు న్యాయం అందించినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి మురళీధర్, ఈస్ట్ జోన్ డిసిపి కరుణాకర్, అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు అనంతయ్య, సురేంద్ర ఆర్.ఐ లు నగేష్, భాస్కర్, చంద్రవేకర్, ఇన్స్‌స్పెక్టర్లు రమేష్, కరుణాకర్, జనార్ధన్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిణధి శోభన్ ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## బిఎన్అర్ కెఎస్ అధ్వర్యంలో అంబేద్కర్ జయంత

### రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకోడ సంపత్



**మాముసూర్, ప్రభాతవార్త ఎప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను బిఎన్అర్‌కెఎస్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రచాన కార్యదర్శి వేములకొండ సంపత్ ఆధ్వర్యంతో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజిముద్దిన్‌తో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లడుతూ డాక్టర్ అంబేద్కర్ రిజర్వేషన్ల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. న్యాయ వాదిగా, ఆర్ధిక వేత్తగా, రాజకీయ వేత్తగా ఈ దేశానికి ఎంతో అందిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లు కార్మిల నాయకులు తదితరులు సాల్గొన్నారు.

## టిజీవో ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 14:** భారత కాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను టిజీవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు. హన్మకొండ నక్కలగుట్ట లోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ జగన్ మోహన్ రావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సెక్రటేరియట్ కు అంబేద్కర్ నామకరణం చేయడం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ అతి పెద్ద విగ్రహాన్ని ఏర్నాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు.

అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో, మేధో సంపత్తిలో పేదల, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేశారని అన్నారు. వారు సంక్షేమానికి తొలి ప్రాధాన్యం ఇచ్చారని, వారు విశ్వమేధావి, అణగారిన వర్గాల వైతాళికుడు, సామాజిక తత్వవేత్త, హక్కుల ప్రధాత, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, హనుమకొండ కార్యదర్శి ప్రవీణ్ కుయార్, సురేష్ రుమార్, రాజేష్ కుమార్, సాయిరాజ్, శ్రీనివాస్ రావు, జగదీష్ లు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధాన అమలు కొరకై భారీ ర్యాలీ

### మద్దతు పలికిన జిటిఎ వరంగల్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గత పాత పెన్షన్ విధానం కోసి టీఎస్‌సీపీఎస్‌ఇయు వారు ఏప్రిల్ 16న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో తలపెట్టిన పెన్షన్ రాజ్యాంగబద్ధమైన హక్కుల కొరకు ర్యాలీని ఎంజిఎం నుండి హనుమకొండ ఏకశిల పార్క్ వరకు భారీ బైక్ ర్యాలీ, అలాగే ఏకశీల పార్క్ నుంచి హనుమకొండ కలెక్టర్ వరకు కొనసాగే పాదయాత్రను విజయవంతం కావడానికి పూర్తి మద్దతను పలుకునతనఆనమని ప్రభుత్వ ఉపాధ్యా సంఘం జీటీఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాశంగౌడ్, జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరు ఈ సందర్భంగా వారు పేర్కొన్న, గురువారం 18వ డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పారశాల ప్రతాప్‌నగర్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో పాత పెన్షన్ విధాన సాధన కోసం టిఎస్‌సిపిఎస్‌ఇయు చేపట్టే కార్యక్రమాలకు జీటిఎ వరంగల్ తరుపున సంపూర్ణ మద్దతు ఉంటుందని ఈ విషయంలో తమను సంప్రదించి టీఎస్‌సీపీఎస్‌ఇయు వరంగల్ జిల్లా శాఖ అధ్యక్షుడు కొంపెల్లి రవీందర్‌రెడ్డికు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వొల్లాజి రాజేందర్, దొంతి రఘు, అరుణ, కిరణ్, అశోక్, పి.మనోహర్, సిహెచ్. భవాని, జిల్లా మండల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం 26వ డివిజన్‌లో యాదగిరి, ఏనుబ్ నగరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 26ం డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ స్నేహ బాంధవుడు కొరివి పరమేష్ పటేల్ పాల్గొని అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగాన్ని రంచించి స్వేచ్ఛ వాయువును అందరికీ సమానంగా పంచి ఇచ్చిన మహనీయుడన్నారు. దేశం గర్వించదగ్గ మేధవుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘీక వ్యవస్థలకు దిక్సూచి వాటికి గట్టి పునాధులు వేసిన రాజ్యాంగ నిర్మాత అని కొనియాడారు. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో సామాజిక న్యాయ సాధికారతలో చరిత్రక అడుగులు వేసి ముందుకెల్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, రాజేందర్, కుమార్‌బాబు, అరుణ్, రాజేషన పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగం అమలు చేయాలి

### కార్పొరేషన్ సిబ్బందికి, పెద్దలకు ఘన సన్మానం
### సోషల్ మీడియా కన్వీనర్ అడెపు వెంకటేష్



**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఎప్రిల్ 14:** తెలంగాణాలో డా.అంబేడ్కర్ రాజ్యాంగం అమలు చేయాలని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేష్ డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా కార్పొరేషన్ సిబ్బందికి డివిజన్ పెద్దలకు సన్మానం చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆవిష్కరణ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. కెసిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ, టి.ఎస్.పి.ఎస్.సి.పేపర్ లీక్ కారణంగా పరీక్షకు హాజరైన వారిలో దళిత సోదరులు ఉన్నారని ఉద్యోగ ఆశావహులకి పరిహారం చెల్లించాలని అన్నారు. కొలువుల కోసం తెచ్చుకున్న తెలంగాణలో అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి ప్రజలకి ఇచ్చిన హామీలు అంబేద్కర్ సాక్షిగా నెరవేర్చాలని కోరారు. ఈ కార్క్రమంలో చింతల్ ప్రాంత యస్.పి కాలనీ వాసులు పెద్దలు మల్లేష్, మధు, సారంగం, భాగ్యమ్మ, సులోచన, గద్దల కుమార్, గద్దల కొమురమ్మ, గద్దల గణేష్, గద్దల కృష్ణ, హనుమండ్ల రఘుపతి, తొగరు రమేష్, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు దుస్సా శ్రీధర్, బి.జె.వై.ఎం ఉపాధ్యక్షుకు లక్క శివ, ఆకారపు శేఖర్, జోగు రాజేంద్రప్రసాద్, జోగు మధు కుమార్, బంక రాజ్ కుమార్ తరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్‌జయంతి వేడుకలు







**జనగామ టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అణగారిన వర్గాల ఆశాజ్యోతి బీఆర్.అంబేద్కర్ అని ఆయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో జనగామ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్‌నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రమల్లసుధాకర్, చెంచారపు బుచ్చిరెడ్డి మేడ శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఐ జిల్లా కార్యాలయంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి సభలు నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి తెలిపారు. అనంతరం మంగళపల్లి జనార్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకురాలు సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, ఆదిసాయన్న, చొప్పరి సోమయ్య, మోటె శ్రీశైలం, చామకూర యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

**– బచ్చన్నపేటలో..**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని జడ్పీవైస్ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ కంత్రిసత్తయ్య అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నల్లగోని పుష్ప బాలకిషన్, అల్వాల ఎల్లయ్య, పడమటి కేశ్వాపూర్‌సర్పంచ్ గిద్దల రమేష్, కేబీఆర్ ఫౌండేసనన చైర్మన్ కొండి వెంకటరెడ్డి, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, కంత్రి సత్తయ్య, గురజగుంట జాన్, మల్యాల బాల్‌నర్సయ్య, ఎంఎస్‌పీ నాయకులు నర్సింగరావు, సీపీఎంనాయులు గొల్లపల్లి బాపురెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్, మదూరి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు అల్వాల రమేష్, యాదగిరి, బీజేపీ నాయకులు గణేష్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**– స్టేషన్‌ఘన్‌పూర్‌లో..**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటారు. అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, గోవింద్‌అశోక్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ స్థానిక బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికిపూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుర్రం యాదగిరి, రామచంద్రం, పీటర్, మల్లేశం పాల్గొన్నారు. సబ్‌స్టేషన్ వద్ద ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు గబ్బెట సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో దళితరత్న అవార్డు గ్రహీత నీలం ఐలేష్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏడీఈ సత్యనారాయణ, ఏఈ చంద్రమోమన్, డివిజన్‌కార్యదర్శి గునిగంటి కృష్ణంరాజు, డాన్‌సురేష్, గుర్రంరాజు పాల్గొన్నారు.

**– జఫర్‌గడ్‌లో..**

అంబేద్కర్ జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లోనిర్వహించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ రడపాక సుదర్శన్,జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, గ్రామ సర్పంచ్ నర్సింగరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. అదేవిధంగా సీపీఎం, సీపీఐ, ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా జయంతిని జరుపుకున్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**–రఘునాథపల్లిలో..**

మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను మండల ప్రజలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నినాదాలు చేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జడ్పీటీసీ బొల్లం అజయ్, పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్, నాయకులు బొల్లపల్లి కృష్ణ, కోళ్లరవి, నాయకులు కొయ్యడ మల్లేశ్, జేరిపోతుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అంబేద్కర్ అందరి వాడని ప్రతీ ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్, సీఐ సంతోష్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ వీరేందర్,జడ్పీటీసీ మణికంఠ, రాష్ట్రనాయకులు చింతస్వామి, తూడి శ్రీనివాస్, ఎంపీపీ వరలక్ష్మి నరేందర్, ఎంపీటీసీ సభ్యుడు తుడి కవిత, పేర్నే ఉష అల్లిబల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**– పాలకుర్తిలో..**

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అణగారిన వర్గాల ఆశాజ్యోతి బీఆర్.అంబేద్కర్ అని వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని గోపాలపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి ఏసీపీ శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, శాఖ గ్రంథాలయం, పోలీస్‌స్టేషన్, జీపీలలో మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐ విశ్వేశ్వర్, ఎస్ఐ శ్రీకాంత్, ఆయా పార్టీల నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమార్వామి, జలగం కుమార్, జి.భాస్కర్, పసునూరి నవీన్, మదార్, రాంబాబు, ఎల్లయ్య, గంట రవీందర్, డా.జివై. సోమయ్య, యాదగిరి, స్వామి, నరేష్, కమ్మగాని శ్రవణ్, సంజయ్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

**–కొడకండ్లలో..**

మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రామవరంలో ఉన్న అంబేద్కర్‌విగ్రహానికి అధ్యక్షులు ధరావత్ సురేష్‌నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షులు మసరం రవీందర్, మండల ఎస్సీసెల్, ఎస్టీసెల్, మైనార్టీసెల్, కిసాన్‌సెల్, మహిళా సెల్ యూత్‌విభాగం, జిల్లా మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, గ్రామపార్టీనాయకులు పాల్గొన్నారు.

**–దేవరుప్పులలో..**

మండలంలోని ఊరూరా అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో ఎంపీపీ బస్వసావిత్రి మల్లేశం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లభార్గవి సుందర్‌రాంరెడ్డి, సర్పంచ్ బిల్ల అంజమ్మ యాదవరెడ్డి, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, కారుపోతుల భిక్షపతి, తీగల సత్తయ్య, బొనగిరి యాకస్వామి, చింతరవి, సుడిగెల హనుమంతు, సర్పంచ్‌లు పులిగిల్ల సుధాకర్, గోపాలదాసు మల్లేశ్, ప్రమీల, రంగయ్య, స్రవంతి, క్రాంతికుమార్, బాబు, నవీన్, సాయిలు, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి

**పాలకుర్తి / జఫర్‌గడ్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
క్రీడలు స్నేహాభావాన్ని పెంపొందిస్తాయని వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ రెడ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోపాలపురం, షాపల్లి గ్రామాల్లోసంయుక్తంగా నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్‌జిల్లా కబడ్డీ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసులు జట్టుగా ఏర్పడి క్రీడాకారులతో కబడ్డీ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు ఎనలేని ప్రాధాన్యత ఉందని, యువకులు పట్టుసాధిస్తే ఉజ్వల భవిష్యత్‌కు పునాది ఏర్పడుతుందన్నారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రపంచస్థాయిలోకబడ్డీ క్రీడకు గుర్తింపు ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు యువత ఆసక్తి చూపుతున్నారని క్రీడాకారులు సమయపాలన పాటించి క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. సీఐలు విశ్వేశ్వర్, సదన్‌కుమార్, గోపాలపురం షాపల్లి సర్పంచ్‌లు చెరిపల్లి రజిత అనిల్, మండల అండాలు యాదగిరి, గోపాలపురం ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు యాదగిరి, యాకయ్య, దర్గయ్య, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, జఫర్‌గడ్ ఎస్ఐలు శ్రీకాంత్, యాకూబ్, రమేష్, మాధవ్, పీఈటీలు రాజయ్య, అశోక్, శ్రీనివాస్,పాల్గొన్నారు.

## జనగామ వార్త

# నిరుద్యోగ మార్చ్‌ని విజయవంతం చేయాలి



**బచ్చన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
వరంగల్ కేయూ చౌరస్తాలోజరగబోయే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ పార్టీ జనగామ జిల్లా ఇన్‌చార్జి పాపారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో బీజేపీ ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షతన మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి పాపారావు హాజరై మాట్లాడుతూ టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీపై నిరసనకు నేడు వరంగల్ కేయూ చౌరస్తాలో జరగబోయే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి అధికసంఖ్యలో పాల్గొనాలని జిల్లా ఇన్‌చార్జి పాపారావు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగానే మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రామయ్య, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబానికి చేయూత అందించిన మిత్రులు



**కొడకండ్ల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
మండలకేంద్రంలోని జడ్పీ పాఠశాలలో 1995-96బ్యాచ్‌లో పదవ తరగతి చదివిన ఏడునూతుల గ్రామానికి చెందిన ఎండి.అంకూస్ ఈనెల 5న అనారోగ్యంతో మృతిచెందాడు. అంకూస్‌కుభార్య, ఇద్దరు కుమార్తెలు కాగా, నిరుపేద కుటుంబానికి చెందిన అంకూస్ కుటుంబాన్ని ఆదుకోవాలని భావించిన పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విదానయర్థులు తమ మిత్రుడు కుటుంబానికి తమవంతు సహాయంగా రూ.51,272ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో నర్మెట శ్రీనివాస్, మద్దెబోయిన లింగయ్య, వెంకటసోములు, నజీర్ శ్రీను,సోమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**బచ్చన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**
కట్కూరు,వీఎస్ఆర్ నగర్ గ్రామాలలో ఆటో యూనియన్ సభ్యులు సోలమైల్‌స్టేజీ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. శుక్రవారం మండలంలోని కట్కూరు వీఎస్ఆర్ నగర్ గ్రామాలకు సంబంధించిన ఆటోయూనియన్ సభ్యులు ప్రయాణీకుల దాహార్తి తీర్చడం కోసం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కట్కూరు వీఎస్ఆర్‌నగర్ ఆటో యూనియన్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ**

జనగామ జిల్లాలో అంబేద్కం జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జనగామ చౌరస్తాలో అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తదితరులు హాజంయ్యారు. ఈసందర్భంగా ఆంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత దళితుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. అందులో భాగంగానే దళితబంధు, దేశలో ఎక్కడా లేనివిధంగా హైదరాబాద్ నగరంలో దేశం గర్వించదగ్గ 125 అడుగుల ఎత్తుకలిగిన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, అంబేద్కర్ విద్యానిధి, ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ ద్వారా అనేక పథకాలు ప్రవేశపెట్టి వారికి చేదోడు వాదోడుగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ఆయనకు ఘనంగా నివాళులర్పించాల్సిన అవసరం అందరిపై ఉందని ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రపంచం గుర్తించిందని,



అందులోభాగంగానే వివిధ కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో ఆయన రచించిన ఆర్టికల్స్ అమలు చేస్తుందని అన్నారు. ఆయన సూచనల మేరకు ముందు విద్య తరువాత బోధన తరువాత ఆచరణ తద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చునని అందులోనే తానుకూడా ఉన్నత శిఖరాలను చేరుకున్నానని గుర్తుచేసుకున్నారు. జిల్లాలోని అందరికి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆయన చూపిన మార్గంలో అందరు నడవాలని కోరారు. బీఆర్.అంబేద్కర్ కృషిపై జనగామ జిల్లా ప్రముఖులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ భిక్షపతి, ఆర్డీవో సిహెచ్. మధు మోహన్, నిర్వాహకులు తదితరులు అంబేద్కర్‌పై వారి అభిప్రాయాలను వ్యక్తంచేశారు. సమావేశంలో డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్డీవో మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ రజిత, జిల్లాలోని అధికారులు, అంబేద్కర్ సంఘం నాయులు, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ కోర్నెలియస్, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణకు తరలిన ప్రతినిధులు



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**

హైదరాబాద్‌లో బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించకుని 125అడుగుల కాంస్య విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో జిల్లానుంచి 12బస్సులలో ఆరువందల మంది ప్రతినిధులు శుక్రవారం బయలుదేరారు. వారికి కావాల్సిన ఏర్పాట్లనుజిల్లా యంత్రాంగం సమకూర్చింది. మార్గమధ్యంలో భోజనం కార్యక్రమం అనంతరం తిరిగి వచ్చేసమయంలో రాత్రిభోజనం కూడా ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారులు జిల్లాపంచాయతీ అధికారి రంగాచారి, పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్ తెలిపారు. అలాగే బస్సుల నిర్వహణ ప్రయాణం ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, ఏడీ మైన్స్ రామాచారి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కాగా, మార్గమధ్యలో పీపీఆర్ ఫంఓన్‌హాల్, హౌషాపూర్, ఘట్కేసర్ వద్ద ప్రతినిధులకు ఏర్పాటు చేసిన భోజన వసతిని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేశారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు.

# పేదింటి ఆడపిల్ల చదువుకు జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి సాయం

**లింగాలఘణపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో ఇటీవల గొరిగె శ్రీను గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబం నిస్సహాయ స్థితిలో ఉండగా శ్రీను కుమార్తె అంకిత డిగ్రీ చదువుతుండగా సంవత్సరం ఫీజు రూ.15వేలు బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడి



వంశీధర్‌రెడ్డి ఆర్థికసాయంగా అందచేశారు. ఆయనతోపాటు నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, గ్రామశాఖ అధ్యక్షులు మోటె వీరస్వామి, కొత్తకొండ గోవర్దన్, ఉపసర్పంచ్ నర్సింగ ఏళ్లస్వామి, నర్సింగ చంద్రయ్య, వార్డుసభ్యులు గాడిపల్లి భాస్కర్, నల్ల మైసయ్య, వంగ సతీష్, ఋషిగంపల ఆంజనేయులు, వట్టిపల్లి సంపత్, దామెర ప్రభాకర్, రాజు, పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ కార్యకర్తలకు ముక్కెర భరోసా



**బచ్చన్నపేట, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

బీజేపీ ప్రతీ కార్యకర్తకు ముక్కెర తిరుపతిరెడ్డి భరోసాగా నిలుస్తున్నాడు అని బీజేపీ కట్కూరు గ్రామశాఖ అధ్యక్షుడు కదునూరి పాండు అన్నారు. బీజేపీ కార్యకర్త గుజ్జుల బాలకృష్ణ గుజ్జుల శివయ్య వారం రోజుల క్రితం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతిరెడ్డి వారి కుటుంబానికి 50కేజీల బియ్యంను తక్షణ సాయంగా అందచేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కట్కూరు బీజేపీ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాకేంద్రంలో ఒకేరోజు నాలుగు ఇళ్లలో చోరీ

**జనగామ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాలో రోజురోజుకు దొంగల బెడద తీవ్రమైన సమస్యగా మారిపోతుంది. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలో జరుగుతున్న వరుస దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి. దీంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు ఉన్నారని తీరిగ్గా ఉందామంటే పోలీసుల ఇండ్లను సైతం దొంగలు వదలకుండా మరింత ఆందోళనలు సృష్టిస్తున్నారు. జిల్లాలో ఒకేరోజు మొత్తం నాలుగు ఇళ్లలో దొంగతనాలు జరిగినట్లు తెలుస్తుంది. బాలాజీనగర్‌లో తాళంవేసి ఉన్న ఇంట్లో ఏడుతులాల బంగారం దొంగిలించిన దొంగలు రూ.80వేల నగదును దొంగతనం చేశారు. అలాగే జ్యోతినగర్ కాలనీలో ఓ ఇంట్లో ఆరుతులాల బంగారంతోపాటు రూ.50వేల నగదును దుండగులు చోరీచేశారు. ఇదే క్రమంలో ఓ ఎస్ఐ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. కానీ ఈ విషయాన్ని మాత్రం పోలీసులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుంది.

# పాలకుర్తి వార్త



## తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**



తిన్నింటి వాసాలు లెక్కపెట్టినట్లుగా ఎమ్మెల్యే రాజయ్యకు జన్మనిచ్చిన కాంగ్రెస్‌పార్టీని విమర్శించడం హాస్యాస్పదమని యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్ విమర్శించారు. శుక్రవారం వసంత్ మాట్లాడుతూ ఇటీవల షోడశపల్లిలో జరిగిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కాంగ్రెస్‌పార్టీకి ఉనికి లేదని అసలు కార్యకర్తలే లేరని ఎమ్మెల్యేరాజయ్య అనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్‌పార్టీలో టికెట్టు ఇచ్చినప్పుడు రాజయ్యను ఎమ్మెల్యేగా గెలిపించింది ఆ పార్టీ కార్యకర్తలే అనే విషయాన్ని మరిచిపోయి మాట్లాడడం సరికాదన్నారు. ఎమ్మెల్యే రాజయ్య కాంగ్రెస్‌పార్టీలో ఉన్నప్పుడు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన విషయం గుర్తు చేసుకోవాలని, బీఆర్ఎస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యే రాజయ్య నిరుపేదలకు ఎన్ని డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇచ్చారో తెలుపాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గానికి ఆరు రిజర్వాయర్లు వచ్చాయని అవి బీఆర్ఎస్ హయాంలో వచ్చాయని ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణకు మారుపేరని, ఇందులో కరుడుగట్టిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని సమయం వచ్చినప్పుడు పార్టీ కార్యకర్తల బలం ఏమిటో తెలుస్తుందన్నారు. ఎమ్మెల్యే రాజయ్య నోరు అదుపులో ఉంచుకోవాలని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు.

## సబ్సిడీ బర్రెలకు దాణా, మందుల కిట్టు పంపిణీ



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

మండలంలోని తాటికొండ గ్రామ క్లస్టర్ కింద గల కొత్తపల్లి గ్రామంలో 9మంది రైతులకు తాటికొండ గ్రామంలో ఏడుగురుకి, మీదికొండలో నలుగురు, చాగల్లులో ఒక రైతుకు ఎస్సీకార్పోరేషన్ కింద ఒక్కొక్కరికి నాలుగు బర్రెల చొప్పున మొత్తం 21మంది రైతులకు ఇటీవల సబ్సిడీ బర్రెలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం తాటికొండ గ్రామ రైతువేదికలో సబ్సిడి కింద వచ్చిన నాలుగు క్వింటాళ్ల దాణా, మందుల కిట్టును గ్రామ సర్పంచ్ చల్లా ఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దళిత పేద రైతుల ఆర్థికాభివృద్ధి సాధించాలనే సంకల్పంతో ఎస్సీకార్పోరేషన్ ద్వారా సబ్సిడీ బర్రెలతోపాటు దాణా మందుల కిట్టు అందచేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు ఉమ్మగోని రమ, మారపాక రేణుక, దామెర ఉపేంద్ర, బర్మారాజయ్య, మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.మౌనిక, తాటికొండ ఆస్పత్రి ఇన్‌చార్జి ఎల్ఎస్ఏ జి.శ్రీనివాస్, ఓఎస్ వెంకన్న, గోపాలమిత్ర రాజేష్, కారోబార్ ఎండి.సలీం తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**జనగామ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

జనగామ ఆర్‌టీసీ చౌరస్తా పోలీస్‌కంట్రోల్ రూమ్ ఆవరణలో కేవీ గ్రీన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఎస్ఐ రఘుపతి, ఫౌండేషన్ చైర్మన్ శరత్‌రెడ్డి, ప్రతినిధులు దేవరాజ్, ఉదయ్‌గౌడ్, రాజు, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

భూపాలపల్లి, ఎప్రిల్14, ప్రభాతవార్త

బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషినల్ ఎస్పీ వి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పోలీస్ శాఖ ఆద్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి తన




అపారమైన మేధా శక్తితో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహానీయుడని అన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి అంటరానితనం, అసమానతలు రూపుమాపుటకు ఎంతో తోడ్పడిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. ఈ ఆకార్యక్రమంలో డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, సతీష్, సంతోష్, రాజేశ్వర్‌రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## చక్రపాణిని సత్కరించిన సింగరేణి జీఎం

భూపాలపల్లి, ఎప్రిల్14, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనికి చెందిన హెడ్ ఓవర్‌మెన్ గడిపె చక్రపాణిని శుక్రవారం సింగరేణి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి సంస్థ నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం క్వార్టర్స్‌కు రామప్పకాలనీగా నామకరణం చేసిన గడిపే చక్రపాణిని గుర్తించిన సింగరేణి సంస్థ శాలువా కప్పి సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో పలువురు సింగరేణి అధికారులు, అసోసియేషన్ నాయకులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి

రేగొండ, ఎప్రిల్14, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట నిర్మాణ కమిటీ చైర్మన్ కోలేపాక బిక్షపతి ఆద్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పున్నం లక్ష్మిరవి, స్థానిక సర్పంచ్ ఏడునూతుల నిశిధర్‌రెడ్డి, ఎంపిటిసి మైస సుమలత బిక్షపతి, పీఏసిఎస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోడేం ఉమెష్‌గౌడ్, మండల అద్యక్షుడు అంకం రాజేందర్, కాంగ్రేస్ మండల అద్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు రమేష్, పట్టెం శంకర్, గండి తిరుపతి, ఐలి శ్రీధర్‌గౌడ్, బోట్ల ధామస్, మోర అశోక్, కోలేపాక సాంబయ్య, మాదాడి కర్నాకర్‌రెడ్డి, రోంటాల సదానందం, మ్యాకల బిక్షపతి, రవీందర్‌రెడ్డి, సురేష్, రాజు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్

భూపాలపల్లి, ఎప్రిల్14, ప్రభాతవార్త

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకోని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, కడారి శంకర్, ఈర్ల సదానందం, బత్తుల స్వామి, ఒరం లక్ష్మణ్, పని రమేష్, ఎండి యూసుఫ్, దామోదర్, కొత్తూరి మల్లేష్, అల్లం శ్రీనివాస్, సదానందం, అడపరాజు, రాసకట్ల సాగర్, సంతోష్ పాల్గొన్నారు.



# ఆదర్శ ప్రాయుడు బాబా సాహెబ్ అంబేద్కర్

భూపాలపల్లి, ఎప్రిల్14, ప్రభాతవార్త

భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ శాఖలు, పలు రాజకీయ పార్టీలు, స్వచ్చంద సంస్థలు, కార్మిక సంఘాలు, కుల సంఘాల ఆద్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగంను రచించిన అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు తోట రంజిత్, రజనీకాంత్, అంబాల శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి శ్రీనివాస్, రాములు, లక్ష్మినారాయణ, కుడుదుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని రాంనారాయణరెడ్డి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి



పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొతుకు ప్రవీణ్, క్యాతరాజు సతీష్, కొరిమి సుగుణ, నేరేల్ల జోసప్, రాజేశ్వరి, శ్రీకాంత్, రాంచందర్, తాల్ల పోషం, మాటేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత జాగృతి అద్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి ఆద్వర్యంలో పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బడితెల సమ్మయ్య, నాయకులు తుండ్ల గణేష్, సందీప్‌గౌడ్, రాజుకుమార్, శ్రీనివాసరెడ్డి, శ్రీరాజ్, వినయ్‌వర్మ, సాంబయ్య, రవీందర్, మల్లయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

7200 తీన్మార్ మల్లన్న టీం జిల్లా అద్యక్షుడు రవిపటేల్ ఆద్వర్యంలో ఇనుగాల ప్రణయ్‌రాజ్, అంబాల నరసయ్య, సామల చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, హెచ్ఎంఎస్, తెలంగాణ జన సమితి, ఐఎఫ్‌టియు, మాల మహానాడు, డిస్మిస్ కార్మిక సంఘం, యువైఎఫ్‌ఐ ప్రజా సంఘాల ఆద్వర్యంలో బాబా సాహెబ్‌కు కన్వీనర్ కామెర గట్టయ్య ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రత్నం కిరణ్, పీక కిరణ్, జాలిగం రాజు, అక్కల బాబు, చంద్రగిరి శంకర్, దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, లక్ష్మినారాయణ, సంపత్, యుగేందర్ తదతరులు పాల్గొన్నారు.

కేటికే 5వ గని వద్ద జరిగిన కార్యక్రమంలో యాక్టింగ్ మేనేజర్ చంద్రశేఖర్‌రావు, లైజన్ ఆఫీసర్ కల్తీ రమేష్, ఎం రమేష్, ఆశాడపు రంగయ్య, ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు బి సత్యనారాయణ, అజ్మీర శంకర్, ఎండి ఆసీఫ్‌పాష, ఎండి రఫీక్, వీరన్న, శంకర్, రఘు, రాయమల్లు, చంద్రమోగిలి, శ్రీనివాస్, సంపత్, కళ్యాణ్ పాల్గొన్నారు.

బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిభిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్ల సృజన్, శేఖర్, శ్రీకాంత్, శ్రీధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆద్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు కుర్మిల్ల శ్రీనివాస్, మురహరి శంకర్, మంతెన భూమయ్య, చెన్న సతీష్, ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ఆద్వర్యంలో జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుసుమ రామక్రిష్ణ, మదుకర్‌రెడ్డి, విజయగిరి నరేష్, పార్నంది క్రాంతి మోహన్, సారంగపాణి, రాజు, తిరుపతి, ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాణ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిషత్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చిత్ర పటానికి సీఈఓ ఎల్ విజయలక్ష్మి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి సిఐ రాంనర్సింహారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రామక్రిష్ణ, ప్రశాంత్, స్వప్న, పోలీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

భూపాలపల్లి పట్టణంలోని పురపాలక సంఘు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభారఘుపతిరావు, కౌన్సిలర్‌లు ముంజంపల్లి మురళీధర్, నూనే రాజు, బద్ది సమ్మయ్య, ధార పూలమ్మ, చల్ల రేణుక, పానుగంటి హారిక, కుర్మిళ్ల రజితశ్రీనివాస్, పీఏసిఎస్ డైరెక్టర్ బెడ్డల పోషయ్య, నాయకులు తిరుపతమ్మ, తాటి అశోక్, పైడిపల్లి రమేష్, బాలరాజు, తిరుపతి, రవి, ఎండి కరీం, కుమార్‌రెడ్డి, రామయ్య, వజ్రమణి, ఐలయ్య, ఎండి ఇర్ఫాన్, బుర్ర రాజు, శ్రీకాంత్ పటేల్, రాకేష్, బట్టు సంపత్ తదతరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నతస్థానానికి ఎదగొచ్చు



మహబూబాబాద్, ఏప్రిల్14, ప్రభాతవార్త

విద్యతోనే ఉన్నతస్థానానికి ఎదగొవచ్చని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆనాడే చెప్పాడని జిల్లా అదనపు కలెక్టర్‌లు అభిలాషఅభినవ్, డేవిడ్‌లు అన్నారు. శుక్రవారం కోర్టు ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్తీగార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ.. ప్రపంచంలోని అన్నిదేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని దేశ రాజ్యాంగాన్ని రచించడంతో మనందరికి ప్రజాస్వామ్యం లభించిందన్నారు. అంటరాని తనం, అసమానతలు రూపుమాపేందుకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని సమానంగా అనుభవించే విధంగా రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ( దళితబంధు పథకం ప్రవేశపెట్టి 305మందికి మంజూరు చేయడం జరిగిందని, బడుగుబలహీన వర్గాల కుటుంబాల బలోపేతం కొరకు కృషిచేయడం జరుగుతుందన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఒక్కొక్కరికి రూ. 2.50లక్షల చొప్పున ప్రొత్స హక బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆర్థికశాస్త్రవేత్త అని, స్త్రీ,పురుషులు సమానహక్కులు కలిగి ఉండాలని, సమాన పనికి సమాన వేతనం అందించేలా కృషిచేశాడన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, ఎస్సి కార్పోరేషన్ ఈడి బాలరాజు, ఆయాశాఖల అధికారులు ఎర్రయ్య, రామారావు, వివిధ సంఘాల నాయకులు కొండ్ర ఎల్లయ్య, సంజీవరావు, శివరాజ్, వీరస్వామి, శ్రీరామ్, సతీష్, రాములు, లక్ష్మణ్‌నాయక్, దర్శనం రామకృష్ణ, రాజమౌళి, కిరణ్, మనోజ్, మంద శశి, ప్రభాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలోని కోర్టు ఎదురుగా అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరైన పాత్రికేయులకు కనీస గౌరవం ఇవ్వకుండా ˇ అధికారులు వివిధ సంఘాల నాయకులను తమ ప్రక్కన కూర్చుబెట్టుకొని పాత్రికేయులను అవమనపరిచారు. దీంతో పాత్రికేయులు చేసేదేమి లేక చెట్లకింద నిల్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

## ఎండలు తీవ్రంగా ఉన్నాయి: తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి



### -రూరల్ ఎస్సై బి.రాంచరణ్

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

గ్రామాలల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా ఇప్పటికే తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని రూరల్ ఎస్సై బి.రాంచరణ్ తెలిపారు. శుక్రవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఇలాంటి సమయంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇప్పటికీగ్రామాలల్లో చెరువులు, కుంటలు నిండుకుండలా ఉన్నాయని అటువైపు పిల్లలు పోకుండా చూడాలని, వేసవి వేడి నుండి ఉపశమనం పొందేందుకు పిల్లలు బావుల వద్దకు వెళ్తుంటారని ఇలాంటి సమయంలో ప్రమాదం జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఇంటిపక్కన వారికి సమాచారం ఇవ్వాడమే కాకుండా పోలీస్‌లకు కూడా సమాచారం ఇవ్వాలని సూచిం చారు. మండలం లోని కొన్ని ప్రాంతాలల్లో గుడుం బా, బెల్లం విగ్ర యాలు జరుగు తున్నట్లు సమాచారం ఉందని, అలాంటి సంఘట నలకు పాల్పడితే శాఖపరమైన చర్యలు తీ న ˇ ం క ˇ ం టామన్నారు. గ్రామాలల్లో ఎలాంటి సమాచారం ఉన్నా యువత ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని అలాంటివారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

# అసమానతలు లేని సమాజమే అంబేద్కర్ లక్ష్యం

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త

దేశంలో ప్రతిఒక్కరు స్వేచ్ఛగా జీవించాలనే లక్ష్యంతో ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



అసమానతలు లేని సమాజం కోసం యెనలేని కృషిచేసిన మహనీయుడని సేవాలాల్‌సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారావత్ వెంకన్ననాయక్ అన్నారు. శుక్రవారం మల్యాల గ్రామశివారు రేగడితండా గ్రామపంచాయతీలో సర్పంచ్ లక్ష్మింభాయ్, ఎంపిటిసి చంద్రులతో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అంబేద్కర్ పేదకుటుంబంలో జన్మించి దేశ రూపురేఖలు మార్చిన గొప్పవ్యక్తి అని, కొనియాడాడు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రాంబాబు, జాతీయ కోర్‌కమిటీ సభ్యుడు ధరావత్ మోతీలాల్, జిల్లా అధ్యక్షుడు గుగులోతు నందులాల్‌నాయక్, హనుమాన్, మహిళాసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకావత్ పద్మాబాయి, దేవి, బుజ్జిబాయి, లక్ష్మిబాయి, సుమన్, హరిలాల్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ,

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరు కొనసాగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ కులనిర్మూలన కోసం తన జివితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, స్నేహబిందు, గాడిపెల్లి శ్యామ్, దర్గయ్య, రమేష్, మధు, ఉపేందర్, సాదిక్, రంజిత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



మహబూబాబాద్, ఏప్రిల్14, ప్రభాతవార్త

పేదప్రజల కోసం నిరంతరం కృషిచేస్తూ బడుగు, వర్గాల ఆశాజ్యోతిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిలిచారని అడిషనల్ ఏఎస్పి జోగుల చెన్నయ్య అన్నారు. శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భీంరావ్ రాంజి అంబేద్కర్ ప్రముఖ న్యాయవాది అని, కులనిర్మూలన కోసం ఎంతో కృషిచేశాడని కొనియాడారు. భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా విదులు నిర్వర్తించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ నర్సయ్య, సురేష్, లాల్‌బాబు, ఆర్.ఎస్.ఐ శేఖర్, సిసి చంద్రకాంత్, రవి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో పల్లె దవాఖానా



చిన్నగూడూరు, ఏప్రిల్14, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదప్రజల కోసం గ్రామాలాల్లో పల్లెధవాఖానా ఏర్పాటు చేసి నిరుపేదలకు సేవ చేస్తుంది. అయితే మహబూబాబాద్‌జిల్లాలోని చిన్నగూడూరు మండలకేంద్రంలో ఉన్న పల్లెదవాఖానా పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. ధవాఖాన చుట్టుప్రక్కల మురికి కాలువ పెరుకపోయింది. ధవాఖాన ముందునుండి గ్రామంలోకి వచ్చే మంచినీటి పైప్‌లైన్ లికేజి కావడంతో మోటారు నడుస్తున్నప్పుడు అక్కడ మొత్తం నీరు కలుషితం అవుతుంది. లికెజి అయిన స్థలంలో నిరుపేరుకపోవడంతో పందులు తిరుగుతున్నాయి. అదేనీరు గ్రామానికి సరఫరా అవుతుందని దీంతో ఆ నీటిని త్రాగిన వారికి దురద వస్తుందని పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ధవాఖానాకు వెళ్లాలంటే ముందుగా పందులే దర్శనమిస్తున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. ఎం.పి.ఓ, ఎం.పి.డి.ఓల దృష్టికి గ్రామస్థులు ఎన్నిసార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని అంటున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న గ్రామ ప్రజాప్రతినిధులు, మండల పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఆరోపిస్తూన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బెల్లయ్యనాయక్ నియామకం పట్ల హర్షం

మహబూబాబాద్, ఏప్రిల్14, ప్రభాతవార్త

ఎఐసిసి జాతీయ ఆదివాసి గిరిజన ఉపాధ్యక్షుడు బెల్లయ్యనాయక్‌ను తెలంగాణ రాష్ట్ర ఆదివాసి గిరిజన చైర్మన్‌గా నియామకం కావడం పట్ల టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్‌నాయక్, పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రంలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం క్యాంపు కార్యాయలంలో సంబరాలు నిర్వహించుకున్నారు. ఒక గిరిజన బిడ్డకు ఇంతటి అవకాశం రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో ప్రత్యేక దృష్టిసారించి వారిలో చైతన్యాన్ని నింపాలనే దృక్పథంతో బెల్లయ్యనాయక్‌ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ నియోజకవర్గ ప్రజల్లో చైతన్యం నింపెందుకు తనవంతు కృషిచేస్తానని బెల్లయ్యనాయక్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజ్యాధికారం రావడం కొరకు ఆహర్నిశలు కృషిచేస్తానని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ గతంలో చేసిన అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నరేష్, సిహెచ్ సీతారాములు, టి.శంకర్, కొత్త యుగేందర్, మండల ఓబిసి అధ్యక్షుడు పుణ్యపూర్తి ఐలయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మరిపెడ, ఏప్రిల్14, ప్రభాతవార్త

సమసమాజ నిర్మాణ స్థాపకుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోత్, బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సిందూరకుమారి, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికోసం తన జీవితాన్ని అంకితంచేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నతకీర్తిశిఖరం అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజు, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాస్, రేఖ, లలిత వెంకటేశ్వర్లు, శ్రీపాల్‌రెడ్డి, వెంకన్న, లక్ష్మినా రాయణ, ఏకలవ్య, వీరన్న,యాకుబ్‌పాషా, నాగరాజు, వెంకన్న, వెంకటనారాయణ, మాధవి,దివ్య గణేష్,శ్రీను పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషిచేస్తాం



మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్14, ప్రభాతవార్త

గ్రామాలల్లో నెలకొన్న మౌళిక సదుపాయాల కోసం తనవంతుగా కృషిచేస్తానని జిల్లాప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్‌పాషా అన్నారు. శుక్రవారం మల్యాల గ్రామంలో హైమ్యాక్స్ సెంటర్ వీదిలైట్లను గ్రామస్థులతో కలసి ప్రారంభించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇప్పటికే గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల కుమార్‌వెంకన్న, నాయకులు తప్పెట్ల వెంకన్న, బొంత వెంకన్న, జెటంగి లింగన్న, ఐలయ్య, యాకన్న, వెంకటేష్, గిరిబాబు, సుధాకర్, అంజిబాబు, సురేష్, మహేష్, రాజు, యాదగిరి, నాగరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి సుందర్ తదితరులు పాల్గొన్నారు. మల్యాల ఎస్సికాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుక

**నెల్లికుదురు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 132 జయంతిని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళర్పించారు.కాగ మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహంనకు నివాళ్ళర్పించిన అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ....డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఈరోజు చట్టసభల్లో ప్రతినిధులుగా ఉంటున్నారంటే అంబేడ్కర్ కృషివల్లనే నేడు సాధ్యం అవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి నవీన్‌రావు, జడ్పిటీసి మేఘ పోతుల శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ యోగేశ్వర్‌రావు, ఎంపిడిఓ శేషాద్రి, నెల్లికుదురు సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, ప్రాజాసంఘాల నేతలు గుండెపాక ఉప్పలయ్య, అశోద బాస్కర్, బిర్రు యాకయ్య, తెలంగాణ మాల జర్నలిస్టు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్, బారస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు, నైనాల ఎంపిటీసి పెరుమాండ్ల గుట్టయ్య, దాసరి యాకయ్య,రజిని కుమార్‌లతోపాటు అధిక సంఖ్యలో పలువురు పాల్గొన్నారు.



## వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి : వివోఏల సంఘం

**నెల్లికుదురు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

ఐకేపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని వివోఏల సంఘం మండల గౌరవ అధ్యక్షులు బిర్రు యాకయ్య, సంఘం ప్రతినిధి ఎండి నసిహాత్‌బేగంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో భస్టాండ్ సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళర్పించిన అనంతరం వినతి పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ.....కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రూ.10లక్షల సాధరణ బీమాతోపాటు ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ ఐడి కార్డులు మంజూరి, గ్రామసంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలనెల వివోఏ వ్యక్తి గత ఖాతాల్లో వేతనం జమచేయాలని,వివోఏలతో ఆన్‌లైన్ పనులు చేయించకూడదని, వివోఏపైన మహిళా సంఘాలు ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌ఎచ్‌జిలకు వివిఎల్ఆర్,అభయహస్తం డబ్బులు చెల్లించాలని,ఎస్‌ఎచ్‌జి లైవ్ సమావేశాలు రద్దు చేయాలని, అర్హులైన వివోఏలకు సిసిలుగా ప్రమోషన్లు కలిగించాలని ఇలా పలు డిమాండ్లతో త్వరలో నిరవధిక దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివోఏలు ఇందిర,రాధిక, విజయలక్ష్మి, విజయలక్ష్మి, ఉష,ఉపేందర్, స్వేత, కవిత, శ్రీను,హైమావతి, స్వప్న,బాలాజీ, మంజుల, కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డా.బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**నడికూడ,ప్రభాతవార్త:**



డా.బీ.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు.స్థానిక సర్పంచ్ ఊర రవిందర్‌రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు దుర్గెట్టి చందు,మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిది నీరటి రాములు,దళిత శక్తి ప్రోగ్రామ్ నాయకుడు సంగాల సుమన్ మరియు దళిత నాయకులు,పలు రాజకీయ పార్టీ నాయకులు డా.బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి వేడుకలు జరుపుకున్నారు.అలాగే మండలంలోని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు,గ్రామాలలోని గ్రామపంచాయతీ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులులర్పించారు.అనంతరం హైదరాబాద్‌లోని సచివాలయం వద్ద 125 అడుగుల ఎత్తులో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు నడికూడ మండలం నుండి దాదాపుగా 50 మంది ప్రజాప్రతినిదులు,దళితనాయకులు హైదరాబాద్‌కు ఆర్టీసి బస్సులో బయలుదేరారు.

## క్రికెట్ జట్టుకు టీషర్టులు పంపిణీ

**పెగడపల్లి- ప్రభాతవార్త :**



మండలంలోని ఏదూమో టలపల్లి గ్రామ క్రికెట్ టీమ్ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆకుల విష్ణు తన స్వంత ఖర్చులు వెచ్చించి క్రీడా కారులకు శుక్రవారం టీ షర్టులు అందించారు. ఈ సందర్భంగా టీ షర్టులు అందించిన ఆకుల విష్ణుకు జట్టు కెప్టెన్ ఎద్ల తిరుపతి రెడ్డి, వైస్ కెప్టెన్ పోతం గంగాధర్, జట్టు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ వేడుకకు హైదరాబాద్ తరలిన నేతలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా హైదరాబాద్ నడిబొడ్డున ప్రపంచంలోనే అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించగా శుక్రవారం ఆయన జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరుగుతుండగా ఆ వేడుకకు తంగళపల్లి మండలం నుండి హైదరాబాద్‌కు మండల ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, నేతలు భారీగా తరలివెళ్లి, విగ్రహావిష్కరణ మహోత్సవంలో పాల్గొన్నారు.

## మదీనా మజీద్‌లో ఇఫ్తార్ విందు

**బేల, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మదీనా మజీద్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ కుంట రఘుకులరెడ్డి హాజర య్యారు. ఈసందర్భంగా పవిత్ర రంజాన్ మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలు మౌలానా నియాజ్‌కు ఖర్జూర పండ్లను తినిపించి ఉపవాసాన్ని విరమింపజేశారు. ఈకార్యక్రమంలో మండల ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో మండల కేంద్రంలో చేయాలని ఎంపీపీ విన్నవించారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులకు మాజీ ఎంపీపీ రఘుకులరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**తొర్రూరు రూరల్, ఏప్రిల్14, ప్రభాతవార్త**



డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి,కమీషనర్ సింగారపు కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎతః రంజిత్, నాయకులు దొంగరి శంకర్, బిజ్జల అనిల్, గజానంద్, పేర్ల జంపా, కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో...**

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఎస్సి మోర్చ అధ్యక్షుడు మంగళంపల్లి యాకయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లెకుమార్, పూసల శ్రీమాన్, రంగు రాములు, రాంమోహన్‌రెడ్డి, సురేష్, రవిబాబు, రాజేష్, శేఖర్, రాజకుమార్, వినయ్‌శర్మ, యాకన్న, రాజు, శ్రీనివాస్, నవీన్, వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

**దంతాలపల్లి, ఏప్రిల్14, ప్రభాతవార్త**



మండలకేంద్రంలో అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలను అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకులు రామకృష్ణ, రాం మూర్తి, వెంకన్న, రాజేష్‌లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పాటుపడ్డాడన్నారు. పేద కుటుంబంలో జన్మించిన అంబేడ్కర్ దేశ రాజ్యాంగాన్ని రచించేస్థాయికి ఎదిగాడని నేటి యువత అతన్ని ఆదర్శంగా తీసుకోని ముందుకెళ్లాలని అన్నారు.

## వ్యాస రచన పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతి రావు పనూలే, డాక్టర్ బిఆర్.అంబేడ్కర్ జయంతు త్యవాలను పురస్కరించుకొని రామగుండంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, తహశీల్దార్ జాహెద్ పాషా ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మహనీయుల జయంత్యుత్సవాల కమిటీ కో కన్వీనర్ కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు వంగ శ్రీనివాస్ గౌడ్, కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్, మాదాసు రామ్మూర్తి, గొర్రె రమేష్, ఇరుకుల్ల రాజనర్సయ్య, శనిగరపు హరీష్, ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయురాల్లు ఉన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను శుక్రవారం గూడూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈమేరకు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సింగుదాల వీరస్వామి ఆధ్వర్యంలో గూడూరు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా భారత ప్రజలకు ఎంతో మేలు జరుగుతున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యుడు కత్తి స్వామి, సురేందర్, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి నర్సయ్య, యండి యాకుబ్‌పాషా, వాంకుడోతు మోతీలాల్, భూక్య సురేష్, భీమానాయక్, రాంబాబు, ఉప్పలయ్య, యాదగిరి, లక్ష్మణ్, కన్నబోయిన వెంకన్న, నాగరాజు, సారయ్య తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక అబ్దుల్ కలామ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.

**మట్టెవాడలో....**

మండలంలోని మట్టెవాడ, కొంగరగిద్ద గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టెవాడ గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్



ఈసం సంధ్య సూర్యనారాయణ, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

**పొనుగోడులో...**

మండలంలోని పొనుగోడు గ్రామంలో శుక్రవారం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. టిఎంఎం జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, వీరునాయక్, చంద్రమౌళి, శ్రీనివాస్, కొండయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహం అక్కడే.. నివాళులక్కడే..

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా రోడ్డుపై నుండి తొలిగించి బస్టాండ్ ప్రాంగణంలో పడేసి ఉంచిన అంబేద్కర్ విగ్రహం వద్దనే శుక్రవారం కొందరు ఆయన జయంతి వేడుకలను నిర్వహించారు. ఒక పక్క అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ ఫోటోతో ఉన్న ఫ్లెక్సీని ఏర్పాటు చేసి జయంతి ఉత్సవాలు నిర్వహిస్తుండగానే మరోవైపు బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న విగ్రహానికి కూడా కొంతమంది పూలమాలలు వేసి నివాళులర్పించగా మరికొందరు తమ నిరసనలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి జరుగుతున్న అవమానంపై ఈనెల 12న 'అంబేడ్కర్



విగ్రహంపై నిర్లక్ష్యం' అన్న శీర్షికతో 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సీరియస్‌గా స్పందించిన కలెక్టర్ సత్వర చర్యల కోసం ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించిన క్రమంలో అదే రోజు విగ్రహ ఏర్పాటుకు అవసరమైన గద్దె నిర్మాణం కొరకు పనులు ప్రారంభించారు. కాగా బస్టాండ్ ప్రాంగణంలో ఉంచిన అంబేద్కర్ పాత విగ్రహాన్ని జయంతి లోగా అక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలిస్తామని అంబేద్కర్ యూత్ నాయకులు చెప్పినప్పటికీ అది జరగలేదు. ఈ క్రమంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు అదే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈనెల 17 నుండి సమ్మెబాట పడుతున్న ఐకెపి వివోఎలు కూడా తమ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. బస్టాండ్ సెంటర్‌లో గతంలో అంబేడ్కర్ విగ్రహం పెట్టిన చోటనే తిరిగి కొత్త విగ్రహాన్ని పెట్టేందుకు ఎన్‌హెచ్ అధికారులు గద్దె నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన నిర్వహిస్తున్న క్రమంలో బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడి నుండి తీసి వేరే చోట ఏర్పాటు చేసే దిశగా కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు దృష్టి సారిస్తే బాగుంటుందని పట్టణ వాసులు అభిప్రాయపడుతున్నారు.

## గంగారంలో అంబేద్కర్ జయంతి



గంగారం, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

గంగారం మండలంలో శుక్ర వారం భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## ఉపకరణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

మండలానికి చెందిన దివ్యాంగులు తమకు అవసరమైన ఉపకరణాల కొరకు ప్రభుత్వానికి ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని విహెచ్‌పిఎస్ కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. డిడబ్ల్యుఓ కార్యాలయం నుండి విడుదలైన ప్రకటన ప్రకారం దివ్యాంగులు ఈనెల 25వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు సమర్పించుకోవాల్సి ఉందని, మండలంలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గూడూరు నుంచి అంబేద్కర్ విగ్రహావిష్కరణకు

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన 125 అడుగుల మహా విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆవిష్కరించిన సందర్భంగా ఈ వేడుకకు శుక్రవారం బిఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆపార్టీ నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ వేడుకకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు గూడూరు నుండి బస్సుల్లో బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు. హైదరాబాద్ తరలివెళ్లిన వారిలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, కార్యదర్శి నూకల సురేందర్, టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్న, బోడ ఎల్లయ్య, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, కటార్‌సింగ్, మన్మోహన్‌రెడ్డి, శోభన్‌రెడ్డి, పెసరి శివ తదితరులు ఉన్నారు.

## పైలెట్ ప్రాజెక్టుగా చిన్నజాతరలను అభివృద్ధి చేయాలి

తాడ్వాయి, ప్రభాతవార్త :

మారుమూలలోని ఆదివాసీ గూడాలలో గిరిజన సంస్కృతికి అద్దం పట్టే చిన్నజాతరలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేయాలని ఐటిడిఏ పెసా కన్వీనర్ కొమురం ప్రభాకర్ డిమాండ్ చేశారు. 1500ల సంవత్సరాల క్రితం భూపతిపురంలో వెలసిన సదాలమ్మ దేవతను పెట్టి వంశస్తుల దొరలు కొలిచి జాతర నిర్వహించేదన్నారు. ముత్తాతల తరం నుండి తాతల వరకు ఇంటింటా చందా వేసి పైసా పైసా కూడబెట్టి జాతర నిర్వహించేదని అన్నారు. ఉద్యోగుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పొదెం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సదాలమ్మ జాతరను అభివృద్ధి చేసి సందర్శించిన భక్తులకు సౌకర్యాల కల్పన కోసం రూ. 20లక్షలను మంజూరు చేయాలని ఐటిడిఏ పీవోకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

## గూడూరులో ఏపూరు వర్ధంతి

గూడూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



దివంగత మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్, మాజీ సమితి అధ్యక్షులు ఏపూరు శ్రీనివాస్‌రెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలను శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ రోడ్డులోని ఆయన నివాసగృహం సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్‌పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి కుమారులు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, మండల కార్యదర్శి శ్రీపాల్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య, మండల మల్లేష్, హెచ్ఎం చీర భిక్షపతి, నూనావత్ స్వామి, ముక్తేశ్వర్, చెన్నబోయిన ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తుల పంపిణి

గూడూరు, ఏ ప్రిల్ 14, ప్రభాతవార్త



జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత, ప్రభుత్వ ఉపాధ్యాయుడు రేగ పాపయ్య ఆధ్వర్యంలో మండలంలోని కొంగరగిద్దకు చెందిన కబడ్డీ క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం కొంగరగిద్ద గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రేగ పాపయ్య తన స్వంత ఖర్చుతో కబడ్డీ క్రీడాకారుల కొరకు ఖరీదు చేసిన ఏకరూప దుస్తులను వారికి పంపిణి చేసారు. అనంతరం అంబేద్కర్ వాదులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెనక ప్రభాకర్ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని నిరుపేదలను గుర్తించి వారికి నెలరోజులకు కావాల్సిన నిత్యావసర సరుకులను అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, ధనసరి రమేష్, ముయ్యబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దొంతి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

నెక్కొండ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త



బిఆర్‌ఎస్ పార్టీ నుండి 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో దొంతి సమక్షంలో శుక్రవారం చేరారు. మండలంలోని పిట్టకాయలబోడుతండ, నాజీ తండ, మత్తడితండ, మీదుగా సాయిరెడ్డిపల్లి, లావుడ్యతండా, పత్తిపాక గ్రామాల్లో నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ గడప గడపకు మాదవన్న హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వామే నేని కాంగ్రెస్ పార్టీలోకి రాగానే ఒకేసారి రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తుందన్నారు. రైతుబందు 15వేలకు పెంచుతుందన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఉపాధి కూలీలకు రూ. 12వేలు ఇస్తామని ఐదు లక్షల వైద్య సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం

నర్సంపేట, ఏప్రిల్ 14, ప్రభాతవార్త

పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కరెంట్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంట్‌లో అంతరాయం ఏర్పడటం వల్ల డెలివరి వార్డులో ఉన్న పేషెంట్స్ నానా అవస్థలు పడ్డారు. ఇట్టి విషయం తెలుసుకున్న బిజెపి పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆసుపత్రిని సందర్శించి రోగులు పడుతున్న అవస్థలను చూసి ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి కరెంటు సరఫరా అంతరాయం లేకుండా చూడాలని కోరారు. డాక్టర్లకు స్టాఫ్ నర్సులకు వార్డు బాయ్‌లకు మాత్రం జనరేటర్ ద్వారా కరెంటు సరఫరా చేస్తున్నారు కాని రోగులు ఇబ్బంది పడుతుంటే కనీసం కనికరించక పోవడం విడ్డూరమన్నారు. జగన్‌తో పాటు నాయకులు కొంపెల్లి రాజు, కూనమల్ల పృధ్వీరాజ్, వల్లాజి నరేందర్, గూడూరు సందీప్, ప్రవీణ్, కోమాండ్ల సప్తగిరి నరేష్‌లు ఉన్నారు.

# సింగరేణి ఆద్వర్యంలో జయంతి వేడుకలు



**భూపాలపల్లి, ఎప్రిల్14, ప్రభాతవార్త**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలోని విగ్రహానికి సింగరేని జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనంలో ఎంతో వివక్షకు గురై ఆంగ్లేయుల పాలనలో ఉన్నత విద్యను అభ్యసించి భావి తరాల భవిష్యత్ కోసం భారత రాజ్యాంగంను రచించి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయుడుగా నిలిచారని అన్నారు. దేశంలోని మతాలు, వర్గాలు, కుల వ్యవస్థలు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా దేశ ప్రజలంతా ఐక్యతతో ఉండాలని చాటారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రసిడెంట్ ఎంవి రావు, ఎస్ఓటుజిఎం వెంకటయ్య, అధికారులు రామలింగం, జోతి, సత్యనారాయణ, అజ్మీర తుకారాం, బి శివకేశవరావు, శ్యాంప్రసాద్, లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్, రమేష్, కృష్ణస్వామి, నాయకులు గొల్ల రమేష్, బి మోహన్, కుమారస్వామి, గుర్తింపు సంఘం నాయకులు ఏబూసి ఆగయ్య, చంద్రమొగిలి పాల్గొన్నారు.

# ప్రపంచ మేదావి బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్

**భూపాలపల్లి, ఎప్రిల్14, ప్రభాతవార్త**

ప్రపంచ మేధావిగా భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు తెచ్చుకున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు. శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంకు మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ అద్యక్షత వహించగా అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించారని, ప్రపంచం గర్వించదగిన గొప్ప మేధావి అని అభివర్ణించారు. ఆయన చూపిన మార్గంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిన్న తనం నుంచి అనేక వివక్షతలను, అవమానాలను ఎదుర్కోని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శకం చేశారని అన్నారు. అంబేద్కర్ ఏ వర్గానికి చెందిన వారు కాదని, ప్రతి వర్గంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించారని పేర్కొన్నారు. అంబేద్కర్ స్పూర్తితో జిల్లాలోని ప్రతి



మండలంలో మే 31లోపు రెండు గ్రంధాలయాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. పట్టణంలో అంబేద్కర్ జంక్షన్ సుందరీకరణ పనులు, అంబేద్కర్ కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం



**-ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**

**ములుగు జిల్లా ప్రభాతవార్త:**

ములుగు జిల్లా పోలీస్ అర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనుకోని విధింగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ గౌష్ ఆలయం శుక్రవారం తన స్వస్థలం అయిన వెంకటాపూర్‌లోని వారి నివాసం వద్ద ప్రసాద్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. దురదృష్టవశాత్తు ఈ ప్రమాదం జరగడం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులందరూ ధైర్యంగడా ఉండాలని, ములుగు జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని, ప్రభుత్వం ద్వారా సంక్రమించాల్సిన అన్ని లాభాలను మంజూరు అయ్యేలా చూస్తానని, ఉద్యోగ అర్హత కలిగిన కుటుంబ సభ్యులతో ఒకరికి ఉద్యోగం లభించేలా చూస్తానని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ములుగు భూపాలపల్లి అశోక్‌కుమార్ ఐపీఎస్, అదనపు ఎస్పీ సదానందం, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ హోంగార్డ్ స్వామి, వెంకటాపూర్ ఎస్ఐ తాజుద్దీన్, ఇరత పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**ఖిలావరంగల్, ఏప్రిల్14, ప్రభాతవార్త**

పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతూ వారి గుండెల్లో అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని వరంగల్ తూర్పు కాంగ్రెస్‌పార్టీ ఎస్సి సెల్ చైర్మన్ రేణుకుంట్ల శివకుమార్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దళితకులంలో జన్మించిన అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని రచించేస్థాయికి ఎదిగారని కొనియాడారు. అంబేద్కర్ జీవితాన్ని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, డిఎంకె జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుధీర్, మహిళా అధ్యక్షురాలు నల్లబెల్లి సుహాసిని, సంగి నాగేందర్, శివ, శేఖర్, అజయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజేపితోనే అభివృద్ధి సాధ్యం

**ఖిలావరంగల్, ఏప్రిల్14, ప్రభాతవార్త**

రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని వరంగల్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. శుక్రవారం అబ్బానికుంట ప్రాంతంలో పల్లెపల్లెకు ఓబిసి-ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం బిసిలకు అందిస్తున్న ప్రయోజనాలను, పథకాలను, రిజర్వేషన్ల గురించి ప్రజలకు వివరించారు. బిసిల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, మాజీ ఉమ్మడివరంగల్‌జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, కందిమల్ల మహేష్, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, క్రాంతి, నాగరాజు, సతీష్, రాజు, జనార్ధన్ పాల్గొన్నారు.



# ఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

## ఘన నివాళులు అర్పించిన ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్



**ములుగు జిల్లా ప్రభాతవార్త:**

మహా మేధావి సంఘసంస్కర్త న్యాయ శాస్త్రవేత్త భారత రాజ్యాంగ పితామహుడు అయినా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తన కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబద్కేర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ శిల్పిగా ప్రజాస్వామ్య పరిరక్షకునిగా సంఘసంస్కర్తగా మహా మేధావిగా విఖ్యాతుడిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరుగాంచారని భారతదేశ చరిత్రలో చిరస్మణీయంగా నిలిచిన నాయుకుడని అంటరాని తనంపై ఎక్కుపెట్టి పదునైన ఆయుధంలా ప్రతిక్షణాన్ని ప్రతి సందర్భాన్ని విశ్లేషిస్తూ అన్యాయాన్ని ప్రశ్నించడం సమానత్వం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ములుగు భూపాలపల్లి అశోక్‌కుమార్ ఐపీఎస్, అదనపు ఎస్పీ సదానందం, సీసీ ఎస్ సిఐ రవీందర్, సిఐ ములుగు రంజిత్‌కుమార్, ఆర్ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ ఆపరేషన్స్ కిరణ్, ఆర్ఎస్ఐ నిర్మల సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## ఘనంగా డా.బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

## హాజరైన తూర్పు ఎమ్మెల్యే నరేందర్ కార్పొరేటర్లు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

భారత రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వరంగల్ మహానగంలో దేశాయిపేట, కాశిబుగ్గ పోచమ్మ మైదాన్, జంక్షన్‌లలో ఆయన చిత్రపటానికి అలాగే కాశిబుగ్గ చౌరస్తాలో ఉన్నటువంటి ఆ మహనీయునికి విగ్రహానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్లు ఘన నివాళ్లర్పించి పూల మాల వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వం, సామాజిక న్యాయాన్ని పేద ప్రజలకు అందించడం, గ్రామస్థాయి నుండి మహనగరాల అభివృద్ధే ధ్యేంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 వల్లనే సీఎం కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ నూతన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. భారత దేశంలో అంబేద్కర్‌కు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేదని గుర్తించి నేడు తెలంగాణ రాష్ట్ర సచివలయానికి డా.బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకొని ఆ మహనీయున్ని నిరంతరం స్మరించుకుటున్నామన్నారు. శుక్రవారం ఆ మహనీయుని 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేసుకొని ఆవిష్కరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అంబేద్కర్ సబ్బండ వర్గాలకు ఆదర్శ ప్రాయుడని ఆ మహనుభావుడి చేసినటువంటి కృషి వల్లే నేడు రిజర్వేషన్ల రూపంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వాన షమీం మసూద్, కార్పొరేటర్లు దొడ్డి కుమారస్వామి, బాలిన నరేష్, కావటి కవిత, సురేష్, జోషి, భోగి సువర్ణ, సురేష్, వస్కుల బాబు, బస్వరాజు, శిరీష, శ్రీమాన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం రాజ్‌కిషోర్, చింతాకుల సునీల్, గోరంట్ల మనోహర్, మావురపు గీత విసయభాస్కర్‌రెడ్డి, దుబ్బ శ్రీనివాస్, టీఎన్జీవోఎస్ ప్రతినిధులు, ముఖ్య నాయకులు బొల్లు సతీష్, జన్ను శ్యామ్, నంబి మురళి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.